



# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

శనివారం 17 అక్టోబర్ 2026 | Akshara Rekha Telugu Daily | వెల : 3/- | సంపుటి : 15 | సంచిక : 159 | పేజీలు : 8




## బంగ్లాదేశ్ తరహాలో పాలన మార్పునకు కాంగ్రెస్ కుట్ర

- రాహుల్‌పై రాజ్‌నాథ్ సంచలన ఆరోపణలు
- భారత్‌లో బంగ్లాదేశ్ తరహా పాలన మార్పునకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని రాజ్‌నాథ్ ఆరోపణ
- ప్రజాస్వామ్యం పేరుతో దేశంలో అరాచకం సృష్టించాలని చూస్తోందని విమర్శ
- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలపై రక్షణ మంత్రి తీవ్ర వ్యాఖ్యలు
- అధికారం కోసమే రాజ్యాంగ సంస్థలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపణ
- ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీని ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు

# ఎల్‌నినోతో ఆహార కొరత ముప్పు!

- ప్రతి గింజనూ కాపాడుకోవాలంటున్న నిపుణులు
- రాష్ట్రంలో వరి సాగులో అగ్రస్థానంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఉంటుంది
- తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా అక్కడ ఉత్పత్తి తగ్గింది.
- ఎల్‌నినో కారణంగా తగ్గుతున్న బియ్యం ఉత్పత్తి



హైదరాబాద్

మానవ మనుగడకు గాలి, నీరు ఎంత అవసరమో, ఆహారం కూడా అంతే అవసరం. ఎల్?నినో ప్రభావంతో రాష్ట్రంలో ఈ కీలక వనరుకు కొరత ఏర్పడే అవకాశం కనిపిస్తోంది. ప్రధానంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇప్పటికే వర్షపాతం తీవ్రంగా లోపించడం వల్ల లక్షలాది ఎకరాల్లో పంట సాగు తగ్గింది. దీని ఫలితంగా రాష్ట్రంలోనే వరి సాగులో అగ్రస్థానంలో ఉండే ఈ ప్రాంతంలో ఇప్పుడు బియ్యం కొరత ఏర్పడే ప్రమాదం పొంచి ఉంది. ఈ పరిస్థితుల దృష్ట్యా ఆహార ధాన్యాలను వృథా చేయకుండా వాటిని సురక్షితమైన పద్ధతుల్లో నిల్వ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా అక్టోబర్ 16న 'ప్రపంచ ఆహార దినోత్సవం' - మిగతా3లో




## అయోమయంలో భారత విదేశాంగ అధికారులు

- మోదీ కోరుకుంటే నేనే వివరిస్తా
- అమెరికా మంత్రి మార్కో రూబియో భారత పర్యటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- రూబియో ముంబయిలో భారత అధికారులతో సమావేశం
- కానున్న నేపథ్యంలో విదేశాంగ శాఖలోనే గందరగోళం నెలకొంది



## పిల్లల సోషల్ మీడియా భద్రత

- సోషల్ మీడియా ముప్పు నుంచి పిల్లల రక్షణపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసు
- పటిష్టమైన నియంత్రణ, వయసు నిర్ధారణ ఉండాలని కోరిన పిటిషనర్లు
- ప్రస్తుత చట్టాలు సరిపోవని, పిల్లలపై తీవ్ర ప్రభావం పడుతోందని పిటిషన్‌లో వెల్లడి
- ఆన్‌లైన్ వేధింపులు, మానసిక ఆరోగ్యంపై పిటిషనర్ల ఆందోళన
- తదుపరి విచారణను డిసెంబర్ 3వ తేదీకి వాయిదా వేసిన ధర్మాసనం

## రాహుల్ తాటాకు చప్పుళ్లకు భయపడం



- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- కేంద్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు విపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపణ
- పది నెలల్లో మోదీ సర్కార్ పడిపోతుందని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శ
- 2029 వరకు మోదీ ప్రధానిగా ఉండాలని ప్రజలు తీర్పు ఇచ్చారని వ్యాఖ్య

# అన్ని విధాలుగా సహకారం



- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ఆహ్వానం
- తెలంగాణకు మరో దిగ్గజ కంపెనీ..
- సీఎం రేవంత్‌తో హ్యుందాయ్ ప్రతినిధుల భేటీ
- సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమైన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ప్రతినిధులు
- జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్లతో ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన
- ఈ కేంద్రం ద్వారా 4,275 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడి
- అనుమతులు వేగంగా జారీ చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్
- తెలంగాణలో కార్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని హ్యుందాయ్‌కు ఆహ్వానం

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా సుమారు 4,275 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. శుక్రవారం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ ఎండీ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ భేటీ సందర్భంగా తమ పెట్టుబడి ప్రణాళికలను సీఎంకు వారు వివరించారు. జహీరాబాద్‌లో నెలకొల్పబోయే ఆర్ అండ్ డీ కేంద్రం స్వరూపం, దాని ద్వారా లభించే ఉపాధి కల్పన వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలియజేశారు. హ్యుందాయ్ - మిగతా3లో



## కొత్త డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అఖిలపక్షం ఏర్పాటు చేయండి

- కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష వైఖరిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- పార్లమెంటులో ప్రవేశపెట్టే ముందు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని పార్టీల అభిప్రాయం తీసుకోవాలని డిమాండ్
- ఆగస్టు 13న వర్షాకాల సమావేశాలను నిరవధికంగా వాయిదా వేసి ఇప్పటికే 64 రోజులు గడిచినా, పార్లమెంట్ ఉభయ సభలను ఇంకా వాయిదా వేయలేదు



## ఇది ప్రభుత్వాన్ని మార్చే కుట్ర

- బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్
- అభిజీత్ దిప్కే, నేహా బోరాను కస్టడీలోకి తీసుకున్న ఢిల్లీ పోలీసులు
- విదేశీ శక్తులతో దేశాన్ని అస్థిరపరిచే ప్రయత్నం చేస్తున్నారు
- ప్రజాస్వామ్యంలో అధికారం ప్రజా తీర్పుతో వస్తుందని వ్యాఖ్య

# దేవరకొండ వెంకన్నకు కనకవర్షం..!

# శ్రీవారి ఆలయానికి రూ.5 లక్షల భారీ విరాళం

దేవరకొండలో దాతల దండు – చరిత్ర సృష్టించిన నేనావత్ కిషన్ నాయక్ దంపతులు

**దేవరకొండ అక్టోబర్ 16 (అక్షర రేఖ న్యూస్ రిపోర్టర్ శ్రీశైలం):** నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణంలో భక్తి ప్రపత్తులు వెల్లివిరుస్తున్నాయి. నూతనంగా నిర్మిస్తున్న అతి పెద్ద శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ నిర్మాణం శరవేగంగా కొనసాగుతుండగా, ఆ ఆధ్యాత్మిక మహా యజ్ఞానికి భక్తులు, దాతలు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ క్రమంలోనే పట్టణానికి చెందిన ప్రముఖ దాత, దాతృత్వానికి మారుపేరుగా నిలిచిన నేనావత్ కిషన్ నాయక్ దంపతులు తమ ఔదార్యాన్ని మరోసారి చాటుకున్నారు. ఆలయ నిర్మాణం కోసం ఏకంగా రూ. 5,00,000 (ఐదు లక్షల రూపాయలు) విరాళంగా అందజేసి అందరి ప్రశంసలు అందుకున్నారు. పవిత్ర వేద మంత్రాల మధ్య విరాళం అందజేత ఆలయ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ కిషన్ నాయక్ దంపతులు ఈ భారీ విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. పళ్లెంలో పూలు, పండ్లతో పాటు నగదును ఉంచి భక్తి శ్రద్ధలతో స్వామి వారికి సమర్పించిన తీరు అక్కడున్న ప్రతి ఒక్కరినీ భక్తి పారవశ్యంలో ముంచెత్తింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందజేసి, తీర్థ ప్రసాదాలు అందించారు. దాతల సేవకు ఆలయ కమిటీ కృతజ్ఞతలు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... "దేవరకొండలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న వెంకటేశ్వర స్వామి ఆలయం, దేవరకొండ ప్రజల చిరకాల స్వప్నం. ఇలాంటి బృహత్తర కార్యానికి కిషన్ నాయక్ దంపతులు అందించిన ఐదు లక్షల విరాళం మరువలేనిది. వారి దాతృత్వం ఇతర దాతలకు స్ఫూర్తిదాయకం. వారి కుటుంబానికి స్వామి వారి కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు, స్థానిక ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేవరకొండలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటున్న వెంకన్న ఆలయం కాగా, దేవరకొండలో నిర్మిస్తున్న ఈ శ్రీ వెంకటేశ్వర



స్వామి ఆలయం పూర్తయితే, తిరుమల తిరుపతిని తలపించేలా భక్తులకు దివ్యమైన అనుభూతిని పంచనుంది. ఇప్పటికే నిర్మాణ పనులు 80 శాతం పూర్తి కాగా, దాతల విరాళాలతో మిగిలిన పనులు కూడా వేగంగా పూర్తి చేసి, త్వరలోనే విగ్రహ ప్రతిష్టాపన చేయాలని కమిటీ భావిస్తోంది.

## స్థానిక శాసన సభ్యులు శ్రీ పాడి కౌశిక్ రెడ్డి గారితో కలిసి గరుడ వస్త్ర సిల్క్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ గారు...





**జమ్మికుంట అక్టోబర్ 16 అక్షర రేఖ** హుజురాబాద్ శాసనసభ్యులు శ్రీ పాడి కౌశిక్ రెడ్డి గారితో కలిసి జమ్మికుంట పట్టణ పరిధిలోని కొండూరు కాంప్లెక్స్ లో గరుడ వస్త్ర సిల్క్స్ ప్రారంభోత్సవ మహోత్సవంలో కలిసి పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ గారు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణం చుట్టుపక్కల ఎన్నో గ్రామాలకు నిలయం ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇలాంటి షాపింగ్ మాల్స్ జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేయడం వల్ల కొంతమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశం తో పాటు పట్టణం కూడా దిన దినం అభివృద్ధి చెందుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ గౌరవ కౌన్సిలర్లు,డా,తిరుపతి ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# నీకు మిగిలిన ఆహారం.. మరొకరి ఆకలి తీర్చవచ్చు

ఆహారాన్ని గౌరవిద్దాం.. వృథాను అరికడదాం

-- ఆహార భద్రత మన బాధ్యత, మన భవిష్యత్తు

**జగిత్యాల, అక్టోబరు 16, అక్షర రేఖ న్యూస్ సురేష్ కుమార్** ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ఆకలితోఅల మటిస్తుంటే, మరోవైపు ఇళ్లలో, హోటళ్లలో, వివాహ వేడుకల్లో పెద్ద మొత్తంలో ఆహారం వృథా కావడం ఆందోళనకరమని విద్యావేత్త, ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయ్ కుమార్ అన్నారు. ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆకలికి సరిపడా ప్లేటులో పెట్టుకోండి.. అవసరమైనంత మాత్రమే తినండి.. ఆహారాన్ని వృథా చేయకండి" అనిపిలుపునిచ్చారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని పెద్దలు చెప్పిన మాటలను నేటి సమాజం మరిచిపోతోందని, రైతు కష్టపడి పండించిన పంట చివరకు చెత్తబుట్టలో చేరడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రతి ఆహారపు గింజ వెనుక రైతు శ్రమ, ప్రకృతి సహకారం, నీరు, భూమి వంటి విలువైన వనరులు దాగి ఉన్నాయని గుర్తుచేశారు. ఆహారాన్ని వృథా చేయడం అంటే కేవలం ఆహారాన్ని పారవేయడం మాత్రమే కాదని, దాని ఉత్పత్తికి వెచ్చించిన వనరులను కూడా వృథా చేయడమేనని వివరించారు. మారుతున్న ఆహారపు అలవాట్లు.. తగ్గుతున్న చిరుధాన్యాల వినియోగం ఒకప్పుడు మన ఆహారంలో జొన్నలు, సజ్జలు, రాగులు, పప్పుధాన్యాలకు అధిక ప్రాధాన్యం ఉండేదని, కాలక్రమేణా ఆహారపు అలవాట్లలో మార్పులు వచ్చాయని డాక్టర్ గంప విజయ్ కుమార్ పేర్కొన్నారు. ప్రస్తుతం సన్నబియ్యం వినియోగం పెరుగుతుండగా, చిరుధాన్యాలు, పప్పుధాన్యాల వినియోగం తగ్గడం ఆందోళన కలిగించే అంశమని అన్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహిస్తూ, సంప్రదాయ చిరుధాన్యాల ప్రాధాన్యాన్ని ప్రజలు గుర్తించాలని సూచించారు. వేడుకల్లో ఆహార వృథాకు అడ్డుకట్ట వేయాలివివాహాలు, శుభకార్యాలు, ఇతర వేడుకల్లో అవసరానికి మించి వంటకాలు సిద్ధం చేయడం, మిగిలిన ఆహారాన్ని నిర్లక్ష్యంగా పారవేయడం సాధారణంగా మారిందని ఆయన అన్నారు. కార్యక్రమాల నిర్వాహకులు అతిథుల సంఖ్యను ముందుగానే అంచనా వేసి, అందుకు అనుగుణంగా ఆహారాన్ని సిద్ధం చేయాలని సూచించారు. సురక్షితంగా వినియోగించదగిన మిగులు ఆహారాన్ని ఆహార భద్రతా నిబంధనలు పాటిస్తూ అవసరమైన వారికి అందించే ఏర్పాట్లు చేయాలని పిలుపునిచ్చారు.విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే అవగాహన కల్పించాలిఆహార వృథాను అరికట్టడంలో కుటుంబాలు, విద్యాసంస్థలు, హోటళ్లు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు సమష్టిగా కృషి చేయాలని డాక్టర్ గంప విజయ్ కుమార్ అన్నారు. విద్యార్థులకు చిన్నప్పటి నుంచే ఆహారం విలువ, రైతుల కష్టం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని సూచించారు. ఆహారాన్ని వృథా చేయడం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు నీరు, భూమి, ఇంధనం వంటి సహజ వనరులపై కూడా అనవసర భారం పడుతుందని వివరించారు."మనకు అవసరమైనంత మాత్రమే తీసుకోవడం ఒక చిన్న అలవాటు కావచ్చు.. కానీ అది మరొకరి ఆకలి



తీర్చడానికి దోహదపడుతుంది. ప్రతి గింజను గౌరవిద్దాం.. ఆహారాన్ని ఆదా చేద్దాం.. ఆకలి లేని సమాజ నిర్మాణానికి మన వంతు బాధ్యతను నిర్వర్తిద్దాం. ఆహారాన్ని కాపాడటం అంటే జీవనాన్ని, ప్రకృతిని కాపాడటమే" అని డాక్టర్ గంప విజయ్ కుమార్ పేర్కొన్నారు.

## శ్రీసూర్య దేవాలయం లో ప్రత్యేక కుంకుమ పూజలు.

--అమ్మ వారికి ముడుపు సమర్పణ.



**జగిత్యాల, అక్టోబరు16, అక్షర రేఖ న్యూస్ సురేష్ కుమార్** జగిత్యాల పట్టణములోని శ్రీ సూర్య దనవంతరి ధనలక్ష్మి సహిత దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. 2026అక్టోబర్16 ఆశ్వీయుజ మాసంశుక్రవారం షష్టి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ యఅ యఅ ష్ట్రఎ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం మరియు అమ్మ వారి ప్రసాదం తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించారు తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు.ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వద్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, మహిళా సభ్యులు జ్యోతి, స్వప్న, లక్ష్మి, లత, అనూష్క, గంగమ్మఅర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకం -- 4వ వార్డులో హర్షం



**అక్టోబర్,16, అక్షర రేఖ న్యూస్ సురేష్** జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని మన 4వ వార్డుకు చెందిన అంగన్వాడీ టీచర్ జ్యోతి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ?5 లక్షలు మంజూరు కాగా ఇప్పటికే ?4 లక్షలు అందాయి మిగిలిన చివరి విడత ?1 లక్ష చెల్లింపునకు సంబంధించిన ఫైనల్ బిల్లు ప్రక్రియలో భాగంగా నిన్న ఫోటో క్యాప్చర్ చేయడం జరిగింది ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ క్యాదాసు నవీన్ కుమార్ గారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి చేకూరాలని ఆకాంక్షించారు అలాగే మన 4వ వార్డులో సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునే వారు తమ దృష్టికి తీసుకురావాలని వారికి ప్రభుత్వ పథకాల ద్వారా అర్హత మేరకు లబ్ధి చేకూరేలా సహకరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తనకు సహకరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వార్డు కౌన్సిలర్ క్యాదాసు నవీన్ కుమార్ కమిటీ సభ్యులు కస్తూరి నరేష్ వార్డు అధికారికి ఏఈ మేడమ్ జ్యోతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ క్యాదాసు నవీన్ కుమార్ కమిటీ సభ్యులు కస్తూరి నరేష్ ఏఈ గారు వార్డు అధికారి అంగన్వాడీ టీచర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలే చేరువ చేయడం మా బాధ్యత!

## ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించే శక్తి లభించాలి

రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి

జోగులాంబ దేవికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి



**జోగులాంబ గద్వాల, అక్టోబర్ 16 (అక్షర రేఖ) :** రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఎల్నినో ప్రభావాన్ని అధిగమించే శక్తిని రాష్ట్ర ప్రభుత్వానికి కలగాలని జోగులాంబ అమ్మవారి ఆశీస్సులు కోరినట్లు క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.ఎల్నినో ప్రభావం నుంచి రైతాంగం,ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు తొలగి,సమృద్ధిగా వర్షాలు కురిసి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని జోగులాంబ అమ్మవారిని ప్రార్థించినట్లు రాష్ట్ర పశు సంవర్ధక,క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.శుక్రవారం దసరా శరన్నవరాత్రుల సందర్భంగా అలంపూర్లోని శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి, రాష్ట్ర ప్రభుత్వం తరఫున కుటంబసమేతంగా శ్రీ జోగులాంబ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ముందుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు, అర్చనలు నిర్వహించడంతో పాటు విఘ్నేశ్వర స్వామికి అభిషేకం చేశారు.అనంతరం శ్రీ జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,పట్టు వస్త్రాలు సమర్పించారు.అర్చకులు అమ్మవారి ప్రసాదం,శేషవస్త్రాన్ని అందజేసి ఆశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ..శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామివార్ల దసరా శరన్నవరాత్రుల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం తనకు ఎంతో పుణ్యప్రదమైన అవకాశమని పేర్కొన్నారు.పేదలు,బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర ప్రభుత్వానికి అమ్మవారు మరింత శక్తి,సామర్థ్యాలను ప్రసాదించాలని కోరుకున్నట్లు తెలిపారు.ఎల్నినో ప్రభావాలు తగ్గి,రాష్ట్రంలో అనుకూల వాతావరణ పరిస్థితులు నెలకొని,సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని శ్రీ జోగులాంబ అమ్మవారిని ప్రార్థించినట్లు మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.రైతాంగం మంచి దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, వ్యవసాయ రంగం సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, ప్రకృతి ప్రతికూల ప్రభావాల నుంచి ఉపశమనం పొందాలని అమ్మవారి ఆశీస్సులు కోరినట్లు పేర్కొన్నారు.రాష్ట్రం సస్యశ్యామలంగా మారి, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సరిత,ఆలయ ఈవో దీప్తి,స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో మార్మోగిన తీదేడు గ్రామం ని అమ్మవారికి ఘనంగా కుంకుమార్చన

దుర్గమ్మ సన్నిధిలో సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు



**చింతపల్లి అక్టోబర్ 16 (అక్షర రేఖ న్యూస్ రిపోర్టర్ శ్రీశైలం):** చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా, భక్తి శ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. గ్రామంలోని రామాలయం వద్ద కొలువుదీరిన దుర్గామాత ఆలయంలో శుక్రవారం రోజున మహిళల ఆధ్వర్యంలో ప్రత్యేక కుంకుమ పూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండే మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సర్పంచ్ ఈ కుంకుమ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా ఆయన అమ్మవారికి పట్టు వస్త్రాలు, పసుపు కుంకుమలు, పూలు, పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన కుటుంబ సభ్యులతో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామ మహిళలతో కలిసి సామూహిక కుంకుమ పూజలో పాల్గొన్నారు. మహిళలు భక్తి పారవశ్యంతో లలితా సహస్రనామాలు, అమ్మవారి భజనలు పాడుతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. దీంతో ఆలయ ప్రాంగణం మొత్తం భక్తి భావంతో మార్మోగింది. అందరి సంక్షేమమే నా లక్ష్యం – సర్పంచ్ ఈ సందర్భంగా సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... జగన్మాత అయిన దుర్గామాత ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నానని అన్నారు. గ్రామంలో ఎలాంటి ఆపదలు రాకుండా, శాంతి, సౌభాగ్యాలు, ఐక్యత వెల్లివిరియాలని, గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. మన పూర్వీకుల నుండి వస్తున్న మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో యువత, మహిళలు, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి



**శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్‌రెడ్డి ఎల్బీనగర్, అక్టోబర్ 16** ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి గురువారం జోనల్ కమిషనర్ వికాస్ మహాతోను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులపై చర్చించారు. అయ్యప్ప కాలనీలో డ్రైనేజీ పనులు, ఆటోనగర్ డంపింగ్ యార్డు పరిసరాల శుభ్రత, ఫుట్‌పాత్‌లు, సీసీ కెమెరాలు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. వైదేహి నగర్‌లో రోడ్ల నిర్మాణం, హరిహరపురం, విజయపురి, పవన్‌పురి కాలనీల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ప్రతిపాదనలు పంపించామని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు.

# చింతపల్లి తహసిల్దార్ కార్యాలయంలో ధరణి కష్టాలు...

**రెండు రోజులుగా మొరాయించిన పోర్టల్ - ఫ్యాన్లు పనిచేయక, మంచినీరు సరిగ్గా లేక రైతుల అవస్థలు**

**చింతపల్లి అక్టోబర్ 16(అక్షర రేఖ న్యూస్):** చింతపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత రెండు రోజులుగా ధరణి రిజిస్ట్రేషన్ పోర్టల్ పూర్తిగా మొరాయించింది. దీంతో రిజిస్ట్రేషన్లు, ధరణి సంబంధిత పనుల కోసం వచ్చిన రైతులు చేసేదేమీ లేక తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ పడిగాపులు కాస్తున్నారు. శుక్రవారం రోజున పోర్టల్ కొంచెం స్లోగా వచ్చినప్పటికీ సర్వర్ సమస్యలతో రిజిస్ట్రేషన్లు సకాలంలో జరగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలం పనులు వదిలి వస్తుంటే రోజంతా కార్యాలయంలోనే గడపాల్సి వస్తుందని వాపోతున్నారు. కనీస వసతులు కరువు: ఒకవైపు పోర్టల్ సమస్యతో రైతులు ఇబ్బంది పడుతుంటే, మరోవైపు తహసిల్దార్ కార్యాలయంలో కనీస వసతులు లేకపోవడం వారి ఇబ్బందులను మరింత పెంచుతోంది. కార్యాలయంలో రైతులు కూర్చోవడానికి సరైన ఏర్పాట్లు లేవు. ఉన్న ఫ్యాన్లు పనిచేయడం లేదు. ఉక్కపోతతో రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అంతేకాకుండా తాగునీటి వసతి సరిగా లేకపోవడం, టాయిలెట్స్ శుభ్రంగా లేకపోవడం, చుట్టూ అపరిశుభ్ర వాతావరణం నెలకొనడంతో రైతులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మహిళా రైతులు అయితే మరింత ఇబ్బంది పడుతున్నారు. ధరణి పోర్టల్ సమస్యను వెంటనే పరిష్కరించి, రైతులకు కనీస వసతులు అయిన ఫ్యాన్లు, తాగునీరు,



మరుగుదొడ్లను మెరుగుపరచాలని రైతులు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయత, సమైక్యతకు ప్రతీక

**--ఏవికె మహేంది ఆర్ట్స్ వారి ఆధ్వర్యంలో ఘనంగాబతుకమ్మ సంబరాలు.**

**--ప్రకృతి సమతుల్యత, పర్యావరణ పరిరక్షణకు బతుకమ్మ పండుగ సూచిక**

**జగిత్యాల, అక్టోబర్ 16, అక్షర రేఖ న్యూస్ సురేష్ కుమార్** జగత్యాల పట్టణంలోని ఏ వి కె మహేంది ఆర్ట్స్ ఇనిష్టుట్ వారి ఆధ్వర్యంలో గోవిందపల్లె లోని ఈషా స్కూల్ ఆవరణలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సారంగపూర్ సబ్ ఇన్స్పెక్టర్ గీత రెడ్డి,జగిత్యాల టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ సుప్రియ, మాజీ జిల్లా పరిషెత్ ఛైర్మన్ దావా వసంత సురేష్ ,జగిత్యాల పట్టణ ప్రముఖ వైద్యులు రాచకొండ నాగ రత్న, డిక్టర్ రోజా, డాక్టర్ భారతి పాల్గొని బతుకమ్మ సంబరాలు ప్రారంభించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా మహిళలు వివిధ రకాల పూలతో,అలాగే మెహంది కోన్స్ తో అందంగా బతుకమ్మలను అలంకరించారు. ఈ సందర్భంగా సారంగపూర్ ఎస్ ఐ గీత మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయత, సమైక్యతకు ప్రతీక అని అన్నారు బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, మహిళల సాధికారతకు, సమాజంలో వారి పాత్రకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ప్రకృతి సమతుల్యతను కాపాడటంతో పాటు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను చాటిచెప్పే పండుగ బతుకమ్మ అని వివరించారు. .తదుపరి జగిత్యాల టౌన్ ఎస్ ఐ సుప్రియ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది తెలంగాణకు గర్వకారణం.ఇది తల్లిదండ్రులు పిల్లలను ఒకే వేదికపై కలిపే పూల పండుగ" అని పేర్కొన్నారు.పిల్లల్లో సాంప్రదాయాల పట్ల గౌరవం, విలువలు పెంపొందించడమే లక్ష్యంగా ఈ వేడుకను ఏర్పాటు చేస్తారు అని అన్నారు.అలాగే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాలను కాపాడుకుంటూ, భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. విద్యార్థినులకు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో మాజి జిల్లా పరిషెత్ చైర్మన్ దావా వసంత సురేష్ మాట్లాడుతూ బతుకమ్మ అంటే మన గౌరమ్మ, మన ఇంటి ఆడబిడ్డ, మన ఇలవేల్పు, తీరొక్క పూలతో మనసంతా పూల పరిమళమై పరుచుకున్న ఆడపడుచుల ఆత్మీయత ఈ బతుకమ్మ. బతుకునిచ్చే అమ్మ, మనందరిని బతికించే అమ్మ మన బతుకమ్మ. తెలంగాణ పూల పండుగ బతుకమ్మ ప్రపంచంలో ఏ దేవుణ్ణి అయినా పువ్వులతో పూజిస్తారు. కానీ ఆ పువ్వులకే పూజ చేసే గొప్ప సంస్కృతి మన బతుకమ్మ. తెలంగాణ ప్రజల జీవన విధానంలో నుంచి పుట్టిన ప్రకృతి పండుగే బతుకమ్మ పండుగ అని, దేవీదేవతలను అర్చించే పువ్వులే బతుకమ్మగా పూజలందుకోవడం తెలంగాణ ప్రజలకు ప్రకృతి పట్ల ఉన్న ఆరాధనను, కృతజ్ఞత భావనను తెలియజేస్తుందని ఆడబిడ్డలు అన్నారు. చిన్న పెద్ద వర్గాలు సమిష్టిగా జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైందని అన్నారు పచ్చదనం, పాడి పంటలు, పశుసంపద, ప్రకృతి వనరుల సమృద్ధితో నేడు తెలంగాణ రాష్ట్రం నిండైన బతుకమ్మను తలపిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఏ వికె మహేంది ఆర్ట్స్ నిర్వాహకులు సౌమ్య మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేవుణ్ణి అయినా పువ్వులతో పూజిస్తారు. కానీ ఆ పువ్వులకే పూజ చేసే గొప్ప సాంస్కృతి మన బతుకమ్మ. తెలంగాణ ప్రజల జీవన విధానంలో నుంచి పుట్టిన ప్రకృతి పండుగే బతుకమ్మ పండుగ అనిఅన్నారు దేవీదేవతలను అర్చించే పువ్వులే బతుకమ్మగా పూజలందుకోవడం తెలంగాణ ప్రజలకు ప్రకృతి పట్ల ఉన్న ఆరాధనను, కృతజ్ఞత భావనను తెలియజేస్తుందని తెలిపారు అన్ని వర్గాల ప్రజలు సమిష్టిగా జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైందని అన్నారు.మెహంది ని నేర్చుకుంటున్న విద్యార్థిని శ్రీవల్లి మాట్లాడుతూ బతుకమ్మ ఈ తొమ్మిది రోజుల పాటు అందరం చిన్న పెద్ద అనే తార తమ్యం లేకుండా అందరం మనవారే అని అనుకుంటు జరుపుకునే పండుగ బతకమ్మ దేవీదేవతలను అర్చించే పువ్వులే పట్ల ఉన్న ఆరాధనను, కృతజ్ఞత భావనను తెలియజేస్తుందని అలాగే పచ్చదనం, పాడి పంటలు, పశుసంపద, ప్రకృతి వనరుల సమృద్ధితో నేడు తెలంగాణ రాష్ట్రం నిండైన బతుకమ్మను తలపిస్తుందని అన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్క స్త్రీ గుర్తుంచుకోవాలిసిన విషయం బతుకమ్మల నిమజ్జన



సమయంలో స్వీయ జాగ్రత్తలతో పాటు, ప్రభుత్వ, మార్గదర్శకాలను పాటిస్తూ ఆనందోత్సహాలతో సద్దుల బతుకమ్మ పండుగను జరుపు కోవాలి మనం మన బ్రతుకమ్మ ఆటలో ఉంటే దొంగలు వారి వారి పనుల్లో వుంటారు అన్ని గమనిస్తూ స్వీయ రక్షణ లో ఉంటూ బ్రతుకమ్మ సంబరాలు జరుపుకోవాలి అని అన్నారు ఈ సందర్భంగా మరొక విషయాన్ని తెలుపుతూ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని జిల్లా ప్రజలు మహిళా మణులు అందరికి మంచి జరగాలని ఆ జగన్మాత గౌరీ దేవిని వేడుకుంటున్నాను ఈ సందర్భంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఏ వి కె మెహంది ఆర్ట్స్ విద్యార్థినిలు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పూల అందాలు, మహిళల కోలాటాలు, సంప్రదాయ గీతాలతో ఈషా స్కూల్ ప్రాంగణం సందడిగా మారింది.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని, మహిళల మధ్య సోదరభావం, ఐక్యతను పెంపొందించడంతో పాటు ప్రకృతితో మానవ సంబంధాన్ని గుర్తుచేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు గీత రెడ్డి, సుప్రియ,జిల్లా పరషెడ్ మాజి ఛైర్మన్ దావా వసంత సురేష్, వైద్యులు రాచకొండ నాగరత్న, మొరపెల్లి రోజా,బొమ్మకంటి భారతి.సామాజిక సేవకురాలు దారం సౌమ్య, బోనగిరి రాధ ,ఏ వి కే మెహంది ఆర్ట్స్ నిర్వాకురాలు ఏ సౌమ్య, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## జై భవాని -- జై దుర్గాదేవి!

**దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం విజయవంతం**





**జమ్మికుంట అక్టోబర్ 16 అక్షర రేఖ** జమ్మికుంట పట్టణంలోని గణేష్ నగర్ 24వ వార్డులో దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని, ఠాకూర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఏఎంసీ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం గారికి, సెక్రెటరీ మల్లేశం గారికి, జమ్మికుంట పోస్ట్ ఆఫీస్ మేనేజర్ యు మహేందర్ గారికి,జిల్లా నాయకులు దొంతుల రాజ్ కుమార్ గారికి ఠాకూర్ రాకేష్ ఠాకూర్ సచిన్ ఠాకూర్ సుశాంత్ పట్టణ నాయకులకు, పోలీస్ సిబ్బందికి, మీడియా మిత్రులకు,బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, యువకులకు, మహిళలకు, భక్తులకు మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. మీ అందరి సహకారం, ప్రోత్సాహం, అభిమానంతో ఈ కార్యక్రమం విజయవంతమైంది. అమ్మవారి ఆశీస్సులు మీ కుటుంబాలపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మీ అందరి సహాయ సహకారాలు అందించాలని కోరుకుంటున్నాము. కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ మరోసారి పేరుపేరునా ధన్యవాదాలు! ఇట్లు, రాజేష్ ఠాకూర్ బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జై శ్రీరామ్! జై భవాని! జై దుర్గాదేవి!

## సరస్వతీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన జయ దుర్గా అమ్మవారు

**--అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.**

**జగిత్యాల ,అక్టోబర్ 16 అక్షర రేఖ న్యూస్ సురేష్ కుమార్** జగిత్యాల పట్టణంలోని విద్యానగర్‌లో జయ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో సామూహిక సరస్వతీ పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా జయ దుర్గా అమ్మవారు సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. చిన్నారులకు సామూహికంగా అక్షరాభ్యాసం చేయించి, విద్యాదేవత ఆశీస్సులు అందించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నప్రసాద దాతగా హైకోర్టు అడ్వకేట్ అజయ్ రెడ్డి వ్యవహరించారు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు.ఈ కార్యక్రమంలో వెంట జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ హరిచరన్ రావు , జున్ను రాజేందర్, జయ దుర్గా సేవా సమితి నిర్వాహకులు ముసిపట్ల లక్ష్మీనారాయణ, దాసరి దామోదర్, నలువాల శ్రీకాంత్, దాసరి శేఖర్ ,అలిశెట్టి కిషన్, బిట్టు, గాదె కార్తీక్, సింగారావు, నడిపి గంగారాం, ఫణిభూషణ్, ప్రసన్న, శ్రీరామ్, భగీరథ, నలువాల భగీరత్, అలిశెట్టి సాయిభూషణ్, సాయి, హరీష్, తిరుపురం శంకర్, మాధురి, ఆయన్స్, ఆధ్వి తదితరులు, యువజన సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో 2బిబార్ల కేటాయింపు లాటరీలో ఐదుగురు అభ్యర్థుల ఎంపిక

**మేడ్చల్, అక్టోబర్ 16 (అక్షర రేఖ):** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ యూనిట్‌కు సంబంధించి, అలియాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీలలో 2బిబార్ల కేటాయింపు కోసం శుక్రవారం జిల్లా కార్యాలయ సముదాయంలో లాటరీ ప్రక్రియ నిర్వహించారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, సమక్షంలో ఈ ప్రక్రియ చేపట్టారు. ఈ లాటరీలో అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఒక బార్‌కు టోకెన్ నంబర్ 175 కలిగిన శైలజ కాసులవధ ఎంపికయ్యారు. మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రెండు బార్లకు టోకెన్ నంబర్ 106 కలిగిన కురా జ్యోతి, టోకెన్ నంబర్ 87 కలిగిన సుంకరి సృజన్ కుమార్ ఎంపికయ్యారు, ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని రెండు బార్లకు టోకెన్ నంబర్ 180 కలిగిన ముద్దన రాహుల్ గౌడ్, టోకెన్ నంబర్ 207 కలిగిన రూపాని శివ కుమార్ ఎంపికయ్యారు. మొత్తం ఐదు 2బి బార్ల కేటాయింపునకు సంబంధించి లాటరీ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేసినట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆర్. ప్రవీణ్ తెలిపారు.




## జమ్మికుంట పట్టణ పరిధిలో సద్దుల బతుకమ్మ మరియు దసరా పండుగ జరుపుకొనుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ గారు...




**జమ్మికుంట అక్టోబర్ 16 అక్షర రేఖ** జమ్మికుంట పట్టణం పరిధిలో బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలను పురస్కరించుకుని మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ గారు మాట్లాడుతూ పలు వార్డుల్లో, ప్రధాన కూడళ్లలో బతుకమ్మ ఆడుకొనుటకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం అక్కా చెల్లెమ్మలు బతుకమ్మ ఆడుకున్న అనంతరం పూలతో పేర్చిన బతుకమ్మలను చెరువు వద్దకు తీసుకెళ్లేందుకు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు మీరు బతుకమ్మలు ఆడిన ప్రదేశంలోనే వాటిని బతుకమ్మ ఉంచండి మున్సిపల్ సిబ్బంది సహకారంతో వాటిని సేకరించి నాయిని చెరువులో వేసేలా చర్యలు తీసుకుంటాం చెరువులో నీరు తక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నాం మన సంప్రదాయాలను కాపాడుకుంటూ, పర్యావరణానికి హాని కలగకుండా బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకుందాం జమ్మికుంట పట్టణ ప్రజలందరూ మున్సిపల్ సిబ్బందికి సహకరించి బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలను విజయవంతం చేయగలరని తెలిపారు..

## అమ్మ వారిని దర్శించుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి



**ఎల్బీనగర్ అక్టోబర్ 16** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం డివిజన్ పరిధిలోని ద్వారకాపురం, ఫణిగిరి కాలనీ, భవానీనగర్, ఇందిరానగర్ కాలనీలలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రశాంత్, సాయి, నరేష్, రాహుల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## రంగారెడ్డి జిల్లా కోర్టు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ కమిటీ ఏర్పాటు



ఎల్బీనగర్, అక్టోబర్ 16 రంగారెడ్డి జిల్లా కోర్టులో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐఎల్‌యూ) కమిటీని ఈ నెల 15న ఏర్పాటు చేశారు. శ్రీమతి టి. సంధ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు అబ్బగాని వెంకటేశ్వర్లు, ప్రభాకర్ హాజరయ్యారు. న్యాయవాదుల ఐక్యతను బలోపేతం చేయడం, వారి సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయడం, హక్కుల పరిరక్షణకు పాటుపడటంపై సమావేశంలో చర్చించారు. అనంతరం 22 మందితో జిల్లా కోర్టు కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కమిటీ అధ్యక్షురాలిగా టి. సంధ్య, ప్రధాన కార్యదర్శిగా కె. రామచందర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా చౌడా కుమారి, బాపు భీమ్‌రావు, కొమరయ్య, సంయుక్త కార్యదర్శులుగా బి. శ్రీదేవి, ఎ. రాజిత, కందుకూరి నరసింహ చారి, కోశాధికారిగా ప్రవీణ్ ఎంపికయ్యారు.

## దిల్‌సుఖ్‌నగర్ కనకదుర్గా అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



ఎల్బీనగర్, అక్టోబర్ 16 దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీ కనకదుర్గా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రాంచందర్, ఈఓ స్నేహలత ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి, అమ్మవారి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట మహేష్ యాదవ్, మధుసాగర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ వేళ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

రూ.5.45 కోట్ల నిధులతో 109 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

వచ్చే ఏడాది సొంతింట్లో బతుకమ్మ సంబరాలు

ఇందిరమ్మ ఇండ్లతో పేదల జీవితాల్లో అభివృద్ధి వెలుగులు

ప్రకృతి మార్పులతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క



**ములుగు జిల్లా బ్యూరో అక్టోబర్ 16అక్షర రేఖ న్యూస్** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా జరుగుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బతుకమ్మ పండుగ వేళ రెండో విడత లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేస్తున్నామని, వచ్చే ఏడాది వారు తమ సొంతింట్లో బతుకమ్మ సంబరాలను వైభవంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. శుక్రవారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మండల పరిధిలోని 13 గ్రామాలకు చెందిన 109 మంది లబ్ధిదారులకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.5.45 కోట్ల నిధులతో నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ సొంత నివాసం లేక ఇబ్బందులు పడుతున్న పేదలను గుర్తించి, వారి సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ములుగు నియోజకవర్గంలో మొదటి విడతలో సుమారు ఐదు వేల ఇండ్లను మంజూరు చేశామని, రెండో విడతలోనూ అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుత విడతలో ఇండ్లు రాని అర్హులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తదుపరి విడతల్లో అవకాశం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పేదలందరికీ సొంత నివాసం ఉండాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రాధాన్యం ఇస్తున్నారని మంత్రి అన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకొని ఇండ్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. పునాది స్థాయి నిర్మాణం పూర్తయిన తర్వాత బిల్లుల చెల్లింపులు ప్రారంభమవుతాయని తెలిపారు. మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉన్న లబ్ధిదారులకు ప్రారంభ నిర్మాణ ఖర్చుల కోసం సంఘాల ద్వారా రూ.లక్ష రుణం పొందే అవకాశం ఉందని వివరించారు. ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను స్థానికంగా అందుబాటులో ఉంచేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. లబ్ధిదారుల వివరాలను ధ్రువీకరించి, నిబంధనల ప్రకారం ఇసుక అందించేలా జిల్లా కలెక్టర్, అటవీ శాఖ అధికారులు, తహసీల్దార్ చర్యలు చేపట్టాలని కోరారు. సర్పంచులు లబ్ధిదారులకు అండగా నిలిచి, ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా దగ్గరుండి సహకరించాలని సూచించారు. కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు స్వీకరించామని, వాటికి సంబంధించిన క్షేత్రస్థాయి పరిశీలనను పూర్తి చేసి తదుపరి చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. గృహాలకు ఉచిత విద్యుత్, రేషన్ బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలతో ప్రజా ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం కింద వంద రోజుల పనులను పెద్ద ఎత్తున కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. పని పరిమాణాన్ని బట్టి రోజుకు సుమారు రూ.310 వరకు కూలి పొందే అవకాశం ఉందన్నారు. పండుగ అనంతరం గ్రామాల్లో ఉపాధి పనులు విస్తృతంగా చేపట్టేలా సర్పంచులు చొరవ చూపాలని కోరారు. ఈ పనులతో కూలీలకు ఆదాయం సమకూరడంతో పాటు గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు లభిస్తుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రకృతి మార్పుల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఇటువంటి పరిస్థితుల్లో అధికారులు ప్రజలకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆయుష్ మిషన్ కింద 10 ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

అక్టోబర్ 31 వరకు దరఖాస్తుల స్వీకరణ

ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ సునీత

**ములుగు జిల్లా బ్యూరో అక్టోబర్ 16అక్షర రేఖ న్యూస్** ములుగు జిల్లాలో జాతీయ ఆయుష్ మిషన్ కింద ప్రజారోగ్య కార్యక్రమం అమలులో భాగంగా 10 ఉద్యోగాలను పొరుగు సేవల ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ సునీత తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఎంపిక కమిటీ ద్వారా నియామక ప్రక్రియ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. నాలుగు ఆయుష్ వైద్యాధికారి పోస్టులకు నెలకు రూ.40,000, ఒక ఫార్మసిస్ట్ పోస్టుకు నెలకు రూ.15,000, ఒక యోగా శిక్షకుడి పోస్టుకు నెలకు రూ.28,000, మూడు బహుళ ప్రయోజన ఆరోగ్య కార్యకర్త పోస్టులకు నెలకు రూ.15,000 చొప్పున వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. ఒక సైకోసోషియల్ కౌన్సిలర్ పోస్టుకు అవసరమైనప్పుడు సేవలు అందించే ప్రాతిపదికన ఒక్కో సందర్శనకు రూ.500 చెల్లించనున్నట్లు, సంవత్సరానికి కనీసం 200 సందర్శనలు ఉండనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు 01.07.2026 నాటికి కనీసం 18 సంవత్సరాలు, గరిష్ఠంగా 44 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయోపరిమితిలో సడలింపులు వర్తిస్తాయని పేర్కొన్నారు. అక్టోబర్ 19 నుంచి 31 వరకు ప్రభుత్వ పని దినాల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. సంబంధిత పోస్టుకు నిర్దేశించిన దరఖాస్తు పత్రంతో పాటు విద్యార్హతలు, అనుభవానికి సంబంధించిన ధ్రువపత్రాలు, ఇటీవల తీసుకున్న పాస్‌పోర్టు పరిమాణ ఛాయాచిత్రాన్ని జతచేయాలని సూచించారు. పూర్తిచేసిన దరఖాస్తులను ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలోని ఆయుష్ విభాగానికి స్వయంగా సమర్పించవచ్చని తెలిపారు. రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపేవారు ఇదే కార్యాలయ చిరునామాకు, ములుగు జిల్లా, తెలంగాణ--506343కు చేరేలా పంపించాలని సూచించారు. అక్టోబర్ 31 సాయంత్రం 5 గంటల తర్వాత అందిన దరఖాస్తులను స్వీకరించబోమని స్పష్టం చేశారు. పోస్టులకు సంబంధించిన అర్హతలు, ఎంపిక విధానం, ఇతర నిబంధనల కోసం అభ్యర్థులు ములుగు జిల్లా అధికారిక వెబ్‌సైట్ ఞఞఞ.ఎబశ్రీబస్త్రబ్.వశ్రీఖఅస్త్రుఖఱ.స్త్రశీఙ.ఱఅ లోని నియామక ప్రకటనను పరిశీలించి, నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని డాక్టర్ సునీత కోరారు.


Nodal officer AYUSH
District Incharge
MEDICAL OFFICER
Govt. Homoeo Dispensary
ETURNAGARAM (V)
Mdl: Eturnagaram, Dist: Mulugu

# మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు




**శామీర్ పేట అక్టోబర్ 16 (అక్షర రేఖ)** బతుకమ్మ ప్రకృతి పండుగ ప్రకృతిలో దొరికే గునుగు, తంగేడు, తీరు రుద్రాక్షాలు, బంతి, చామంతి తీరొక్క పూలతో తీరు తీరు బతుకమ్మను పేర్చి అవే పువ్వులను నీటిలో వేసే ప్రకృతి పండుగ ఇది. పర్యావరణాన్ని కాపాడే పండుగ ఈ బతుకమ్మ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక అన్నారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా చీఫ్ ప్లానింగ్, జిల్లా విద్యాశాఖ, జిల్లా కో-ఆపరేటివ్,ఐసిడిఎస్, డిఐఈఓ, ఆర్అండ్ బి,జిల్లా సంక్షేమ శాఖలు ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయాలు, సంస్కృతి స్ఫురించేలా బతుకమ్మల అలంకరణ, పాటలు, నృత్యాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది.

# ఆరవ రోజున సరస్వతీ మాత రూపంలో దర్శనమిచ్చిన అష్టాదశ పీఠం అమ్మవారు

--అమ్మవారిని దర్శించుకున్న భక్తులు.



**జగిత్యాల ,అక్టోబర్ 16, అక్షర రేఖ న్యూస్ సురేష్ కుమార్** జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ రోడ్ లోని వాసవి కల్యాణ మండపంలో నెలకొలిపిన అష్టాదశ శక్తి పీఠం,శ్రీ మహారాజ సేవ సమితి వారి ఆధ్వర్యంలో దుర్గ దేవి శరన్ నవరాత్రుల సందర్భంగా ఆరవ రోజున సామూహిక సరస్వతీ పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారు సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. చిన్నారులకు సామూహికంగా అక్షరాభ్యాసం చేయించి చదువుల తల్లి విద్యా దేవత జ్ఞానాన్ని ప్రసాదించే తల్లీ శ్రీ సరస్వతీ మాత ఆశీస్సులు అందించారు ఈ కార్యక్రమంలో సుమారు 100 మందికి పైగా పిల్లలకు సరస్వతి పూజ చేపించారు ఈ కార్యక్రమంలో దీక్ష భవనిలు,పట్టణ ప్రజలు తదితరులు పాలుగొన్నారు

# సంఘటన్ సృజన్ అభియాన్ ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 16** ఈరోజు ది 16-10-2026 న గాంధీభవన్ హైదరాబాద్ లో ఏ ఐ సి సి కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కో ఇంచార్జి సచిన్ సావంత్,సంఘటన్ సృజన్ అభియాన్ చైర్మన్ గంప వేణు గోపాల్ లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తో మండల, పట్టణ, గ్రామ, బూత్ కమిటీలపై నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొని, జిల్లా లోని మండల, పట్టణ, గ్రామ, బూత్ కమిటీలపై సవివరంగా వివరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాలలో మండల , పట్టణ కమిటీలు పూర్తి చేశామని ఆయా నియోజకవర్గాల శాసనసభ సభ్యులు అందరూ సహకరిస్తున్నారని, అదే విధంగా మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కమిటీల ఏర్పాటు చేశారని, అదే అతి తొందరలో గ్రామ, డివిజన్, బూత్ కమిటీలు పూర్తి చేస్తామని అన్నారు.

# పీహెచ్‌సీ చుంచుపల్లిలో ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో తనిఖీలు

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి..




**ములుగు జిల్లా బ్యూరో అక్టోబర్ 16 అక్షర న్యూస్** ములుగు జిల్లా మంగపేట మండలం చుంచుపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సందర్శించి, అక్కడి వైద్య సేవలు, పారిశుద్ధ్య పరిస్థితులు, మందుల నిల్వలను పరిశీలించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వలు, రిజిస్టర్లు, వ్యాక్సిన్ల నిల్వ కోసం ఏర్పాటు చేసిన రిఫ్రిజిరేటర్ తదితర అంశాలను పరిశీలించి, వాటి నిర్వహణకు సంబంధించిన వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, ఆరోగ్య కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని పీఓ సూచించారు.

# లక్ష్మీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**శామీర్ పేట, అక్టోబర్ 16 (అక్షర రేఖ) :** శ్రీగాయత్రి మహాక్షేత్రంలో కన్నుల పండవగా శరన్నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆలయ వ్యవస్థాపకులు, వాక్ బ్రహ్మ, శిష్యజనోద్ధారక డాక్టర్ ఎస్విఎల్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో వేదబ్రహ్మణుల మంత్రోశ్చరణల మధ్య శుక్రవారం శరన్నవరాత్రోత్సవాలు జరిగాయి. ఆర వ రోజు అమ్మవారిని లక్ష్మీ దేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనము, పంచగవ్య ప్రాసన, ఋత్విక్ గరణము, అంకురార్పణము, కళశస్థాపన, అనుష్ఠానములు జరిపారు. ఉదయం అమ్మ వారికి ఉపనిషత్పూర్వక అభిషేకము, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, వేదపారాయణం, చండీ సప్తశతీపారాయణ, చండీ హోమం, దేవి భాగవత పారాయణము, శ్రీ చక్ర నవవర్ణార్చన, త్రికాల సహస్ర నామార్చనలు, తీర్థప్రసాద వితరణ చేశారు. ఉదయం 10 గంటలకు ఆలయంలో జరిగిన కుంకుమార్చనలో మహిళా భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అలాగే మధ్యాహ్నం 3-30 గంటల నుంచి చండీ హోమము. సాయంత్రం 5-30 గంటల నుంచి శ్రీ చక్ర నవావరణార్చన, సాయంత్రం 6-30 గంటల నుంచి లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం, శ్రీ సూక్త పారాయణం, వేద స్వస్తి, దేవి భాగవత ప్రవచనం నిర్వహించారు. రాత్రి 8 గంటలకు మహామంత్రపుష్పం, దర్బారు సేవ, ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వినియోగం చేశారు. ఈ పూజల్లో ఉమ్మడి మండలం భక్తులతో పాటు నగరానికి చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఉమ్మడి శామీర్ పేట మండలంలో.... ఉమ్మడి శామీర్ పేట మండలంలోని వివిధ గ్రామాలలో శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు. మంటపాలలో అమ్మవారిని ఏర్పాటు చేసి ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించారు. ఆయా గ్రామాలలోని అమ్మవార్ల ఆలయాలలో శరన్నవరాత్రోత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి.

# తీదేడు భవాని రామలింగేశ్వర స్వామి ఆలయానికి సోలార్ కాంతి

ఆలయ అభివృద్ధికి గ్రీన్ ఎనర్జీ తోడు - మండపానికి జూకా సంస్థ భారీ విరాళం

దక్షిణ మండప నిర్మాణానికి రూ.3 లక్షల చేయూత - దాతలకు సర్పంచ్ స్వప్న శేఖర్ రెడ్డి కృతజ్ఞతలు



**చింతపల్లి అక్టోబర్ 16 (అక్షర రేఖ న్యూస్ రిపోర్టర్ శ్రీశైలం) :** చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో వెలసిన శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి జూకా సోలార్ పవర్ ప్లాంట్ యాజమాన్యం గ్రీన్ ఎనర్జీ తోడుగా నిలిచింది. ఆలయ దక్షిణ మండప నిర్మాణం కోసం రూ.3,00,000 (మూడు లక్షల రూపాయలు) భారీ విరాళాన్ని అందజేసి దాతృత్వాన్ని చాటుకుంది. గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి గారికి జూకా సోలార్ ప్లాంట్‌ూూవీ శ్రవణ్ కుమార్, ఎ= నరేష్, తారక్, జానకిరామ్ తదితర యాజమాన్యం ఈ మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వప్న శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... గుడి అభివృద్ధికి గ్రీన్ ఎనర్జీ సంస్థ ముందుకు రావడం సంతోషకరమన్నారు. దేవాలయాల అభివృద్ధికి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతి దాతకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. జూకా సోలార్ అందించిన ఈ రూ.3 లక్షలతో దక్షిణ మండప నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ్రూజూ డైరెక్టర్ తిరుమణి పాపయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమావత్ హనుమ నాయక్, మాజీ ఉప సర్పంచ్ లు ఉలుపాల శేఖర్ రెడ్డి, సోనగంటి గోవర్ధనాచారి, వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, గ్రామ పెద్దలు మర్రు రామారావు, ఉలుపాల పురుషోత్తం రెడ్డి, సిమర్ల శ్రీను యాదవ్, మర్రు శ్రీనివాస రావు, సిమర్ల ఆంజనేయులు, మునగాల అశోక్, తిరుమణి రవి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలి

ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ జంబో కమిటీ ప్రకటన

నూతన కమిటీని ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్



**ఏటూరునాగారం, అక్టోబర్ 16 అక్షర రేఖ న్యూస్** ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయి జంబో కమిటీని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ శుక్రవారం ప్రకటించారు. మండల పార్టీ అధ్యక్షుడిగా దేవులపల్లి విజయ్ కుమార్‌తో పాటు వివిధ హోదాల్లో నాయకులను నియమిస్తూ కమిటీని వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన నాయకులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ వివరాలు: మండల అధ్యక్షుడు: దేవులపల్లి విజయ్ కుమార్ ఉపాధ్యక్షులు: వాసం రాంబాబు తూర్పటి కుమారస్వామి ప్రధాన కార్యదర్శి: సరికొప్పుల శ్రీనివాస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు: చెల్ల వినయ్ కోశాధికారి: కురపాటి వేణు అధికార ప్రతినిధి: గంపల శివ సహాయ కార్యదర్శులు: అట్కూరి ఎల్లయ్య రాందాస్ సత్యనారాయణ ప్రచార కార్యదర్శులు: సానప కిరణ్ కందకూరి రతన్ వావిలాల సాంబాశివారావు మండల కమిటీ సభ్యులు కుర్సం మహేష్ నగరకంటి ముత్తేష్ కుదురుపాక శ్రీను జాడి సత్యనారాయణ ధనసరి లక్ష్మన్ రావు వావిలాల పెద్ద ఎల్లయ్య మాదరి రమేష్ జంగం సమ్మయ్య కామెండ్ల కుమార్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలి ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ మాట్లాడుతూ, నూతన కమిటీలో బాధ్యతలు చేపట్టిన నాయకులందరూ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ, కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంపొందించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పైడాకుల అశోక్ ఆకాంక్షించారు. నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో పూలవనంగా మారిన కార్యాలయ ప్రాంగణం.

**పూల పండుగొచ్చె.. కలెక్టరేట్ మురిసె!**

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ.**

**మహిళలు శాసించే స్థాయికి ఎదగాలి.**

**రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.**





**ములుగు జిల్లా బ్యూరో అక్టోబర్ 16అక్షర రేఖ న్యూస్** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం నుంచి పుట్టిన విశిష్టమైన పండుగ బతుకమ్మ అని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు అధ్యక్షతన నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు.దఅనంతరం మహిళా అధికారులు, ఉద్యోగులతో కలిసి మంత్రి బతుకమ్మ ఆడి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏ స్థాయిలో ఉన్నా మన పూర్వీకుల నుంచి వచ్చిన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగకు ఎంతో విశిష్టత ఉందన్నారు. పసుపుతో గౌరమ్మను రూపొందించి పూజించడం వంటి ఆచారాల్లో సంప్రదాయంతో పాటు శాస్త్రీయ దృక్పథం కూడా మిళితమై ఉందని పేర్కొన్నారు. బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ సంప్రదాయబద్ధంగా ఆడాలని సూచించారు. అందరూ కలిసి ఆడిపాడటం వల్ల ఆనందం, పరస్పర ఆత్మీయత పెరుగుతాయన్నారు. మహిళలు యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన, ఆశయమని మంత్రి పేర్కొన్నారు. ఆ లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున మహిళా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా, సామాజికంగా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉద్యోగులు తమ కుటుంబాలతో సంతోషంగా ఉంటూ, విధి నిర్వహణలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కష్టపడి పనిచేసి సాధించిన ఫలితం ఎంతో సంతృప్తిని, ఆనందాన్ని ఇస్తుందన్నారు. ప్రజల ముఖాల్లో సంతోషం నింపేలా అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగ ప్రతి ఒక్కరిలో ఆనందాన్ని, ఐక్యతను నింపుతుందని అన్నారు. తాను మహారాష్ట్రకు చెందినప్పటికీ తెలంగాణకు వచ్చిన తర్వాత ఇక్కడి బతుకమ్మ, దసరా వేడుకల విశిష్టతను తెలుసుకున్నానని తెలిపారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, మహిళలంతా కలిసి పాటలు పాడుతూ ఆడిపాడే దృశ్యం ఎంతో ఆకట్టుకుంటుందన్నారు. మహిళా అధికారులు, ఉద్యోగులు ఉత్సాహంగా ఈ సంబరాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మంత్రి సూచించిన విధంగా మరింత అంకితభావంతో పనిచేసి ప్రజలకు సేవలందిద్దామని పిలుపునిచ్చారు. అందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో కార్యాలయ ప్రాంగణం పూలవనంగా మారింది. మహిళా ఉద్యోగులు బతుకమ్మ పాటలతో లయబద్ధంగా అడుగులు వేస్తూ ఉత్సాహంగా ఆడిపాడారు. మంత్రి సీతక్క వారితో కలిసి బతుకమ్మ ఆడటంతో సంబరాల్లో మరింత ఉత్సాహం నెలకొంది. అనంతరం ములుగు మండలానికి చెందిన 25 మంది, మల్లంపల్లి మండలానికి చెందిన ఏడుగురు కలిపి మొత్తం 32 మంది లబ్ధిదారులకు ముప్పై రెండు లక్షల మూడు వేల ఏడు వందల పన్నెండు రూపాయల విలువైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి సీతక్క పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ములుగు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఆసియా షాహిన్, రాష్ట్ర పంచాయతీ రాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు, మహిళా అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో నూతన బార్ అండ్ రెస్టారెంట్ కేటాయింపు ప్రక్రియ పూర్తి

**జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు**




**ములుగు జిల్లా బ్యూరో అక్టోబర్ 16 అక్షర రేఖ న్యూస్** ములుగు మున్సిపాలిటీ పరిధిలో నూతన బార్ అండ్ రెస్టారెంట్ కేటాయింపునకు లక్కీ డ్రా ప్రక్రియ పూర్తయిందని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు తెలిపారు. శుక్రవారం ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో లక్కీ డ్రా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 41 బార్ల ఏర్పాటుకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయగా, అందులో ములుగు మున్సిపాలిటీ పరిధిలో ఒక బార్‌కు అవకాశం కల్పించారు. దీనికి సంబంధించి సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 12 వరకు దరఖాస్తులు స్వీకరించగా, మొత్తం 376 దరఖాస్తులు అందాయి. వీటికి నిర్వహించిన లక్కీ డ్రాలో 349 టోకెన్ నంబరు గల దరఖాస్తుదారుడు బార్ అండ్ రెస్టారెంట్ కేటాయింపునకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు అమ్మవారి అన్నదానంలో మంచినీటి కష్టాలు

**సింగరేణి అధికారుల పర్యవేక్షణ లోపంపై భక్తుల ఆగ్రహం**

**కార్మికుల నుంచి రూ. 55 వేలకు పైగా చందాల వసూలు.. ఖర్చులపై అందని లెక్కలు**

**భక్తులకు కనీస వసతులు కల్పించడంలో ఆలయ కమిటీ వైఫల్యం**

**తక్షణమే విచారణ జరిపి పారదర్శకత పాటించాలని డిమాండ్**







**మణుగూరు సెప్టెంబర్ 16 (అక్షర రేఖ)** మణుగూరు సింగరేణి ఏరియా పరిధిలోని పైలెట్ కాలనీ, సివిల్-1, సీఎస్పీ కాటా వద్ద కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భోజనానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు కనీసం గుక్కెడు తాగునీరు కూడా అందించకపోవడంపై స్థానికులు, భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం కోసం ఆలయ కమిటీ ప్రతినిధులు 37 మంది శాశ్వత కార్మికుల నుంచి సుమారు రూ. 1,500 చొప్పున మొత్తం రూ. 55 వేలకు పైగా విరాళాలు సేకరించారు. కార్మికుల కష్టార్జితంతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమంలో కనీస మంచినీటి వసతి, సరైన పర్యవేక్షణ లేకపోవడం నిర్వాహకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని భక్తులు ఆరోపిస్తున్నారు. సేకరించిన విరాళాలు ఎంత, వాటిని వేటికి ఖర్చు చేశారన్న వివరాలను బహిర్గతం చేయకుండా దాటవేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సింగరేణి పరిధిలోని దేవాలయాల నిర్వహణ, కార్మికుల విరాళాలతో జరిగే కార్యక్రమాలపై స్థానిక అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందని స్థానికులు మండిపడుతున్నారుఇప్పటికైనా సంబంధిత సింగరేణి యాజమాన్యం మరియు పర్సనల్ అధికారులు జోక్యం చేసుకుని, సేకరించిన నిధుల వ్యయంపై పారదర్శక విచారణ జరపాలని, భవిష్యత్తులో ఇలాంటి లోపాలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం.







**తాడ్వాయి మండలంలో మంత్రి సీతక్కకు ఘన స్వాగతం**

**మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన మంత్రి సీతక్క**

**మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం.**

**అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం.**

**ములుగు జిల్లా బ్యూరో అక్టోబర్ 16 అక్షర రేఖ న్యూస్** ములుగు జిల్లా , తాడ్వాయి మండలంలో రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క కి మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలతో కలిసి మంత్రి సీతక్క గారు బతుకమ్మ ఆడి సందడి చేశారు.మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మండల అధ్యక్షులు మంకిడి నరసింహ స్వామి ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, తాడ్వాయి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించి వాటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని, రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి సీతక్క గారు పిలుపునిచ్చారు , రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. బిప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి , సహకార సంఘం చైర్మన్ బొల్లు దేవేందర్ ముదిరాజ్ , మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాల నాగమణి , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ , ఆత్మ కమిటీ చైర్మన్ సహకార సంఘం మాజీ చైర్మన్ పులి సంపత్ గౌడ్ , ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అరెమ్ లచ్చు పటేల్ , జిల్లా ప్రధాన కార్యదర్శి జాలపు అనంత రెడ్డి , జిల్లా కార్యదర్శి ఇర్ప సునీల్ దొర , సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గడ్డం నాగ భూషణం , మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండీ ముజఫర్ , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోడి సతీష్ , బిసి సెల్ మండల అధ్యక్షులు యాషాడపు మల్లయ్య , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పురుషోత్తం నారాయణ , కిసాన్ సెల్ మండల అధ్యక్షులు భూషబోయిన రవి కుమార్ , ఎహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గొంది సరిత , సర్పంచులు , మాజీ సర్పంచులు ,ఉపసర్పంచులు , గ్రామ కమిటీ అధ్యక్షులు , మండల నాయకులు , మహిళలు యూత్ నాయకులు , తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి

**ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్**



**ములుగు జిల్లా బ్యూరో అక్టోబర్ 16 అక్షర రేఖ న్యూస్** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాలని, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి నాయకుడు, కార్యకర్త కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రాధాన్యత కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పైడాకుల అశోక్ తెలిపారు. ప్రజల సమస్యలను సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ నాయకత్వం సూచనలు, సలహాలను పాటిస్తూ ఐక్యతతో ముందుకు సాగాలని, పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు.

## బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించిన హాస్పిటల్ సిబ్బంది

**సంప్రదాయబద్ధంగా బతుకమ్మ వేడుకలు**



**ఏటూరునాగారం, అక్టోబర్ 16 అక్షర రేఖ న్యూస్** ఏటూరునాగారంలోని హాస్పిటల్‌లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హాస్పిటల్ సిబ్బంది, మహిళా ఉద్యోగులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మలను చుట్టూ తిరుగుతూ పాటలు పాడి, ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సిబ్బంది మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఐక్యతను, ఆనందాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. వేడుకల అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, మహిళా ఉద్యోగులు పావని.సమ్మక్క. నాగమణి.తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి మంత్రి సీతక్క ఆర్థిక సహాయం

**మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు**



**ములుగు జిల్లా బ్యూరో అక్టోబర్ 16 అక్షర రేఖ న్యూస్** .మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఇండ్ల యాకయ్య తల్లి రామక్క ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు పార్టీ నాయకులతో కలిసి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా రామక్క చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తరఫున,మృతురాలి దశదిన కర్మ ఖర్చుల నిమిత్తం రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.బాధిత కుటుంబానికి అండగా నిలిచి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి చింత పున్నారావు,జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య,జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు మురుకుట్ల నరేందర్,జిల్లా నాయకులు మాసిరెడ్డి వెంకటరెడ్డి,మండల నాయకులు శానం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తా

**మండల అధికార ప్రతినిధి గా గంపల శివ**

**ఏటూరునాగారం, అక్టోబర్ 16అక్షర రేఖ న్యూస్** ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఎన్నికైన గంపల శివ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తనపై నమ్మకం ఉంచి పార్టీ మండల కమిటీలో కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, నాయకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ--శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్కకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు తనపై చూపిన అభిమానానికి, నమ్మకానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అప్పగించిన అధికార ప్రతినిధి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని గంపల శివ స్పష్టం చేశారు. పార్టీ విధానాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు, పార్టీ అభిప్రాయాలను ప్రజలకు స్పష్టంగా వివరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానని పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం, ప్రజల సమస్యలను సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లడం తన ప్రధాన ప్రాధాన్యతలుగా ఉంటాయని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని గంపల శివ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. పార్టీ నాయకత్వం సూచనలు, సలహాలను పాటిస్తూ, కార్యకర్తలకు తగిన గుర్తింపు కల్పించేలా సమన్వయంతో పనిచేస్తానని అన్నారు. కాంగ్రెస్ కుటుంబానికి కృతజ్ఞతలు తనకు ఈ బాధ్యతను అప్పగించిన ప్రతి నాయకుడి నమ్మకాన్ని గౌరవిస్తూ, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని గంపల శివ తెలిపారు. తన నియామకం మరింత బాధ్యతను పెంచిందని, రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ విజయానికి, ప్రజల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనపై నమ్మకం ఉంచిన మంత్రి సీతక్క, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌తో పాటు పార్టీ నాయకత్వానికి మరోసారి



కృతజ్ఞతలు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని గంపల శివ పేర్కొన్నారు.

## ములుగు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గా అయ్యోరి యణయ్య

**ఏకగ్రీవంగా ప్రకటించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్**



**ములుగు జిల్లా బ్యూరో అక్టోబర్ 16అక్షర రేఖ న్యూస్** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి ఢ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క సూచనల మేరకు, మంగపేట మండలం లోని దొమేడ గ్రామ పంచాయతీకి చెందిన అయ్యోరి యణయ్య ను కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గా నూతనంగా ఏకగ్రీవంగా ప్రకటించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ములుగు జిల్లా ఎస్టీ సెల్ విభాగం లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్నా సంక్షేమ పథకాలు గడప గడప కు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అని ఆకాంక్షిస్తూ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో .. జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్,ఆత్మ చైర్మన్ చిటమట రఘు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్,మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, ఏటూరునాగారం మండల అధ్యక్షులు విజయ్ కుమార్,గంపల శివ.లతో పాటుగా జిల్లా, నియోజకవర్గం, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నరు..

## బీజేపీ కిసాన్ మోర్చా అధ్వర్యంలో సబ్ స్టేషన్ ముట్టడి



**ములుగు జిల్లా బ్యూరో అక్టోబర్ 16 అక్షర రేఖ న్యూస్** ములుగు జిల్లా కేంద్రం లో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత ఆధ్వర్యంలో ములుగు జిల్లా విధ్యుత్ సబ్ స్టేషన్ ను బీజేపీ నాయకులు ముట్టడి చెయ్యడం జరిగింది ఈ సబ్ స్టేషన్ ముట్టడి కార్యక్రమం కు జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు సిరికొండ బలరాం ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం కోసం రైతులను నమ్మించడానికి వరంగల్ డిక్లరేషన్ పేరుతో రైతులకు 24గంటల నాణ్యతమైన విద్యుత్ ఇస్తామని చెప్పి ఇప్పుడు కనీసం 12గంటలు కూడా విద్యుత్ ఇవ్వడం లేదాని అన్నారు అదేవిదంగా ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రైతులకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యని వెడల ప్రజల పక్షాన బీజేపీ పోరాటం చెయ్యక తప్పదాని అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ ఉపాధ్యక్షులు భర్తపురం నరేష్ జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు దండి వెంకటేశ్వర్లు యువమోర్చ జిల్లా అధ్యక్షులు మాదరి శ్రీకాంత్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పళ్ళ బుచ్చయ్య బీజేపీ మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వెల్దండి వెంకన్న బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వీబీ-జీ రామ్ జీ పనులను పర్యవేక్షించిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్



**రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 16 అక్షర రేఖ న్యూస్ సురేష్** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామ శివారులోని నల్లగుట్ట వద్ద మండుటెండలో జరుగుతున్న వీబీ-జీ రామ్ జీ పనులను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న కమ్యూనిటీ హార్వెస్టింగ్ ఫామ్ పాండ్ పనులను ఎంపీడీవో బింగి చిరంజీవితో కలిసి పరిశీలించి పనుల కొలతలు, నాణ్యతా ప్రమాణాలు, మస్టర్ రోల్స్ వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎండను సైతం లెక్క చేయకుండా చెమటోడ్చుతున్న కూలీల వద్దకు స్వయంగా వెళ్లి వారితో మమేకమయ్యారు. అధికార హోదాను పక్కనపెట్టి కూలీలతో కలిసి ఫోటో దిగి, వారితో ఆత్మీయంగా మాట్లాడటం అందరినీ ఆకట్టుకుంది. వీబీ-జీ రామ్ జీ వేతనం సకాలంలో అందుతుందా, మస్టర్ లో పేర్లు సరిగ్గా నమోదు అవుతున్నాయా, పని ప్రదేశంలో తాగునీరు, ప్రథమ చికిత్స పెట్టె, నీడ వంటి కనీస సౌకర్యాలు ఉన్నాయా అని కూలీలను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరంలో ఈ ప్రాంతంలో చేసిన వీబీ-జీ రామ్ జీ పనులు ప్రస్తుతం ఏ విధంగా సద్వినియోగం అవుతున్నాయో కూడా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నీటి సంరక్షణకు, భూగర్భ జలాల పెంపునకు ఈ ఫామ్ పాండ్ లు ఎంతో కీలకమని, పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని, ప్రతి రూపాయి ప్రజాధనం సద్వినియోగం కావాలని, కూలీల సంక్షేమంలో నిర్లక్ష్యం వహించవద్దని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దిండిగాల గంగు రామస్వామి గౌడ్, ఉప సర్పంచ్ దుంపల నర్సారెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్వర్ణ, టెక్నికల్ అసిస్టెంట్ విజయ్, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, మేట్లు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టంపేట లో అమ్మవారి కి ఘనంగా కుంకుమ పూజలు, బోనాలు

**లిభక్తిశ్రద్ధలతో పాల్గొన్న మహిళలు, ప్రజలు**



**రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 16 అక్షర రేఖ న్యూస్ సురేష్** శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లోని దుర్గాదేవి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గాదేవి వద్ద శుక్రవారం రోజున కుంకుమ పూజ, బోనాలు, శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి,శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయం లో ప్రతిష్టించిన దుర్గా భవాని కి మాతలచే కుంకుమ పూజ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చనల అనంతరం భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశిస్సులు పొందారు. ఈ కార్యక్రమాన్ని దుర్గాదేవి ఉత్సవ కమిటి సభ్యులు, శివ భక్త మార్కండేయ స్వామి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి,శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దుర్గాదేవి ఉత్సవ కమిటి సభ్యులు, పద్మశాలి సేవా సంఘం ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.

## అక్రమ నిర్మాణాలను ఆపి దేవాలయ ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి

**: శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ మాజీ చైర్మన్ లక్ష్మీనారాయణ**









**శామీర్ పేట, అక్టోబర్ 16(అక్షర రేఖ) :** అక్రమ నిర్మాణాలను అడ్డుకొని దేవాలయ ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ మాజీ చైర్మన్ లక్ష్మీనారాయణ (నాని) వివిధ శాఖల అధికారులను కోరారు. శామీర్ పేట మండలం దేవరయాంజాల్ పరిధిలోని దేవాదాయ శాఖకు చెందిన ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని దేవరయాంజాల్ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ మాజీ చైర్మన్ లక్ష్మీనారాయణ శుక్రవారం కీసర ఆర్డీవో ఎన్ వెంకట్ రెడ్డి, కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రామలింగం, శామీర్ పేట తహసిల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. శామీర్ పేట మండల పరిధిలో నీ దేవరయంజాల్ గ్రామంలో ప్రభుత్వ భూమి దేవాలయ భూమి లో సర్వే నెంబర్-63 లో ఎలాంటి అనుమతులు తీసుకోకుండ అక్రమంగా నిర్మిస్తున్న కన్వెన్షన్ హాల్, గోదాము, రెండు విల్లాల నిర్మాణాలను అడ్డుకొని ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఏ ఒక్క ప్రభుత్వ కార్యాలయం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా అతి పెద్ద కన్వెన్షన్ హాలు, గోదాము, రెండు పెద్ద పెద్ద విల్లాలు నిర్మిస్తున్నారని తెలిపారు. దీంతో ప్రభుత్వానికి చాలా నష్టం చేకూరుతుందని, ఇలాంటి అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి ఈ ప్రభుత్వ భూమిని కాపాడాలని వివిధ శాఖల అధికారులను కోరారు.

## నవదుర్గ క్షేత్ర పీఠంలో సరస్వతీ మాత రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారులి

**--అమ్మవారిని దర్శించుకున్న భక్తులు.**



**జగిత్యాల, అక్టోబర్16 అక్షర రేఖ న్యూస్ సురేష్ కుమార్** జగిత్యాల పట్టణంలోని గోవిందపల్లె లోని నవదుర్గ సేవ సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మవారి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఆరవ రోజున మూల నక్షత్రం పురస్కరించుకుని దుర్గా మాత సరస్వతి దేవి అలంకారం భక్తులకు దర్శనమిచ్చారు సామూహిక సరస్వతీ పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారు సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. చిన్నారులకు సామూహికంగా అక్షరాభ్యాసం చేయించి చదువుల తల్లి విద్యా దేవత జ్ఞానాన్ని ప్రసాదించే తల్లి శ్రీ సరస్వతీ మాత ఆశీస్సులు పొందారు ఈ కార్యక్రమంలో దీక్ష భవనిలు,పట్టణ ప్రజలు తదితరులు పాలుగొన్నారు

## రంగారెడ్డి జిల్లా కోర్టు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ కమిటీ ఏర్పాటు





**ఎల్బీనగర్, అక్టోబర్ 16** రంగారెడ్డి జిల్లా కోర్టులో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐఎల్‌యూ) కమిటీని ఈ నెల 15న ఏర్పాటు చేశారు. శ్రీమతి టి. సంధ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు అబ్బగాని వెంకటేశ్వర్లు, ప్రభాకర్ హాజరయ్యారు. న్యాయవాదుల ఐక్యతను బలోపేతం చేయడం, వారి సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయడం, హక్కుల పరిరక్షణకు పాటుపడటంపై సమావేశంలో చర్చించారు. అనంతరం 22 మందితో జిల్లా కోర్టు కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కమిటీ అధ్యక్షురాలిగా టి. సంధ్య, ప్రధాన కార్యదర్శిగా కె. రామచందర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా చౌడా కుమారి, బాపు భీమ్‌రావు, కొమరయ్య, సంయుక్త కార్యదర్శులుగా బి. శ్రీదేవి, ఎ. రాజిత, కందుకూరి నరసింహ చారి, కోశాధికారిగా ప్రవీణ్ ఎంపికయ్యారు.

## గోలేటి శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం..



**రెబ్బెన,( అక్షర రేఖ):** రెబ్బెన మండలం గోలేటి టౌన్ షిప్ లోని శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ ధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి నవరాత్రుల సందర్భంగా శుక్రవారం కుంకుమ పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం భక్తజనుల కోసం మహా అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్ గౌడ్, వరదల సంతోష్, దుర్గం రవీందర్, పర్వతి సాయి, జిల్లాల సతీష్, సల్ల మహేష్, రాకేష్, విజయ్, బాలు నాయక్, సంజయ్, దుర్గం సాయి, పర్వతి అంజి, రాజు, ప్రణయ్, అక్షయ్, కస్తూరి రవి కుమార్, నవీన్ గౌడ్ లు పాల్గొనడం జరిగింది.

## అల్లీపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో వివిధ రకాల రుణ, సదుపాయాలు

**అత్యధిక వడ్డీ పొందే డిపాజిట్ పథకాలు**




**రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 16 అక్షర రేఖ న్యూస్ సురేష్** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు వివిధ రకాల రుణ సదుపాయాలు అందిస్తున్నట్లు బ్యాంకు మేనేజర్ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కార్లు, ట్రాక్టర్లు, జేసీబీలు, హార్వెస్టర్లు తదితర వాహనాలతో పాటు టాటా, అశోక్ లేలాండ్, ఐషర్ వంటి కంపెనీలకు చెందిన వాణిజ్య వాహనాల కొనుగోలుకు రుణాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రుణాలు, బంగారు ఆభరణాలపై గోల్డ్ లోన్లు, ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు ఎడ్యుకేషన్ లోన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన పిఎంఈజిపి, పిఎంఎఫ్ఎంఈ, పీఎం కుసుమ్ , ఏఐఫ్ ల రుణాలు కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. అన్నారు. అదేవిధంగా, బ్యాంకులో డిపాజిట్లు చేసే ఖాతాదారులకు ఆకర్షణీయమైన వడ్డీ రేట్లతో డిపాజిట్ పథకాలు 444 రోజులు, టీజీబీ సహస్ర (1000రోజులు) అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇతర బ్యాంకులతో పోలిస్తే తమ బ్యాంకులో మెరుగైన వడ్డీ ప్రయోజనాలు పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. అల్లీపూర్ గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు తెలంగాణ గ్రామీణ బ్యాంకు అందిస్తున్న వివిధ రకాల రుణ, డిపాజిట్ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ రాజేష్ ఈ సందర్భంగా కోరారు.

# ములుగు అటవీ శాఖలో మహిళా ఉద్యోగులపై వేధింపుల ఆరోపణలు!

**ఉన్నతాధికారిపై సమగ్ర విచారణకు డిమాండ్..**

**ప్రమోషన్లు, బిల్లుల వ్యవహారంపైనా అనుమానాలు**

**బాధితులకు రక్షణ కల్పించి నిజానిజాలు నిగ్గు తేల్చాలని ఉద్యోగుల విజ్ఞప్తి**




**ములుగు జిల్లా బ్యూరో అక్టోబర్ 16 అక్షర రేఖ న్యూస్** ములుగు జిల్లా అటవీ శాఖలో ఓ ఉన్నతాధికారిపై మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారంటూ వస్తున్న ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. విధి నిర్వహణలో భాగంగా కింది స్థాయి మహిళా ఉద్యోగులతో వ్యవహరించే తీరుపై ఫిర్యాదులు ఉన్నాయనే ప్రచారం నేపథ్యంలో, ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఉద్యోగ వర్గాల నుంచి డిమాండ్లు వినిపిస్తున్నాయి. పోలీస్‌స్టేషన్ వరకు వెళ్లిందా? సదరు అధికారి వ్యవహారంపై గతంలో పోలీస్‌స్టేషన్ వరకు ఫిర్యాదు వెళ్లిందని, అనంతరం ఉద్యోగ సంఘం పరిధిలో రాజీ ప్రయత్నాలు జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ అంశాలకు సంబంధించిన అధికారిక వివరాలు, ఫిర్యాదు పత్రాలు, విచారణ నివేదికలు అందుబాటులోకి రావాల్సి ఉంది. ఆరోపణల్లో వాస్తవమెంత? వాటి వెనుక ఉన్న పరిస్థితులేమిటి? అనే అంశాలపై నిష్పక్షపాత విచారణ జరగాల్సిన అవసరం ఉంది. ప్రమోషన్లు, బిల్లుల పెండింగ్‌పై ప్రశ్నలు! సదరు అధికారికి సన్నిహితంగా ఉండేవారికి ప్రాధాన్యత లభిస్తోందని, తమకు అనుకూలంగా వ్యవహరించని ఉద్యోగుల బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందని కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలను నిర్ధారించేందుకు ప్రమోషన్ల ఉత్తర్వులు, బిల్లుల పెండింగ్ వివరాలు, సంబంధిత ఫైళ్లను పరిశీలించాల్సి ఉంది. పరిపాలనా నిర్ణయాలు నిబంధనల ప్రకారమే తీసుకున్నారా? అనే అంశంపై కూడా స్పష్టత రావాల్సి ఉంది. జిల్లా అటవీ శాఖ ఉన్నతాధికారుల స్పందన ఏది? ఒకవైపు మహిళా ఉద్యోగులపై వేధింపుల ఆరోపణలు, మరోవైపు పరిపాలనా వ్యవహారాలపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో జిల్లా అటవీ శాఖ ఉన్నతాధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది. ఫిర్యాదులు అందితే వాటిని నిర్లక్ష్యం చేయకుండా, బాధితుల గోప్యతను కాపాడుతూ నిబంధనల ప్రకారం విచారణ చేపట్టాలని ఉద్యోగులు కోరుతున్నారు. నిష్పక్షపాత విచారణతోనే నిజాలు వెలుగులోకి! మహిళా ఉద్యోగులు ఎలాంటి ఒత్తిళ్లు, బెదిరింపులు లేకుండా తమ ఫిర్యాదులను తెలియజేసేలా రక్షణ కల్పించాలని, అవసరమైతే సంబంధిత శాఖ ఉన్నతాధికారులు, మహిళా ఫిర్యాదుల పరిష్కార కమిటీ ద్వారా విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారికి కూడా తన వాదన వినిపించే అవకాశం కల్పించి, అందుబాటులో ఉన్న ఆధారాల ఆధారంగా నిష్పక్షపాతంగా నిర్ణయం తీసుకోవాలి. ములుగు జిల్లా అటవీ శాఖలో వెలుగుచూస్తున్న ఈ ఆరోపణలపై సంబంధిత ఉన్నతాధికారులు ఎప్పుడు స్పందిస్తారు? సమగ్ర విచారణకు ఆదేశిస్తారా? మహిళా ఉద్యోగులకు న్యాయం జరుగుతుందా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

# తెలంగాణ అడబిడ్డల అత్మీయబంధం పండుగ బతుకమ్మ... విద్యుత్ శాఖ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి

**విద్యుత్ శాఖ కార్యాలయంలో ఘనంగా వేపకాయల బతుకమ్మ వేడుకలులి**



**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ -16:** తెలంగాణ ఆడబిడ్డల జీవనంతో ముడిపడిన ఆత్మీయ బంధం, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని విద్యుత్ శాఖ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసా చారి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెం విద్యుత్ శాఖ సర్కిల్ కార్యాలయ ప్రాంగణంలో ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ వేడుకలను మహిళా అధికారులు, ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎస్ఈ శ్రీనివాసా చారి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా అధికారులు, ఉద్యోగులు రంగురంగుల వివిధ రకాల పుష్పాలతో బతుకమ్మలను అందంగా పేర్చి, గౌరమ్మకు పసుపు, కుంకుమ, పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కొబ్బరికాయ, ప్రసాదాలు సమర్పించి, గౌరమ్మ ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ చేరి మహిళా ఉద్యోగులు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా ఆటపాటలతో సందడి చేశారు. పూల సోయగాలు, బతుకమ్మ పాటలు, మహిళల కోలాటాలతో విద్యుత్ శాఖ కార్యాలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. బతుకమ్మ సంబరాల్లో ఎస్ఏఓ జి. శ్రీధర్, డిఇ టెక్నికల్ కిరణ్ కుమార్, డిఈ ఎంఆర్ టీ ఉ కన్స్ట్రక్షన్ కిరణ్ చక్రవర్తి, డిఈ డీపీఈ వెంకటేశ్వర్లు, ఏవో రెవెన్యూ శ్రీధర్, వివిధ కార్మిక సంఘాల ముఖ్య నాయకులు, రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు, ఇతర అధికారులు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు

# సింగరావుపేట శివాలయంలో ఘనంగా అక్షరాభ్యాసం

**--చిన్నారులకు పలకలు,బుక్స్ పెన్నులు బలపాలు పంపిణీ చేసిన ఎన్నారై భక్తుడు**



**జగిత్యాల అక్టోబర్16 అక్షర రేఖ న్యూస్ సురేష్ మానేరు** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం సింగరావు పెట్ గ్రామంలో ని శ్రీ నవదుర్గా సేవా సమితి శివాలయంలో అమ్మవారి జన్మదిన నక్షత్రం మూల నక్షత్రం సందర్భంగా అక్షరాభ్యాస మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో విద్యాభ్యాసం ప్రారంభించిన చిన్నారులకు ఓ ఎన్నారై భక్తుడు పుప్పాల రాజారెడ్డి పిల్లల చదువులకు ఉపయోగపడే పలకలు, బల్పాలు బుక్స్,పెన్నులు ఇచ్చి ఆధ్యాత్మికతతో పాటు సామాజిక బాధ్యతను చాటుకున్నారు ఈ సందర్భంగా విద్యాదానమే అన్ని దానాల్లోకెల్లా మహత్తరమైనదని, చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలనే సంకల్పంతో వీటిని పిల్లలకు అందచేశారు ఈ కార్యక్రమంనకు సహకరించినదుకు ఆలయ కమిటీ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు ఈ పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములైన దాత కుటుంబానికి శ్రీ నవదుర్గా అమ్మవారి, పరమశివుని దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, వారు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆలయ అర్చకులు, భక్తులు మనస్ఫూర్తిగా ప్రార్థించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ములుగు జిల్లా లో బతుకమ్మ సంబరాలు

**అధికారులు సిబ్బందితో కలిసి సంబరాలలో పాల్గొన్న జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్**



**ములుగు జిల్లా బ్యూరో అక్టోబర్ 16 అక్షర రేఖ న్యూస్** ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ములుగు జిల్లా మహిళా అధికారులు సిబ్బంది కోసం బతుకమ్మ సంబరాలు ఏర్పాటు చేశారు. ఈ బతుకమ్మ సంబరాలలో జిల్లా ఎస్పీ గారు స్వయంగా అధికారులతో కలిసి పాల్గొని అందర్నీ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సదానందం, ఏటూరు నాగారం ఏఎస్పీ మనన్ భట్ ఐపిఎస్, డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్, ములుగు డిఎస్పి రవీందర్, ఇన్స్పెక్టర్లు, రిసర్వ్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు..

# ఇందిరమ్మ మహిళా డెయిరీ లబ్ధిదారులకు పశువుల షెడ్ల నిర్మాణం వేగవంతం చేయాలి ...

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**10 వేల మంది మహిళలకు నైపుణ్య శిక్షణ అందించేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి**

**ఇందిరా మహిళా డెయిరీపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ అక్టోబర్- 16** ఇందిరమ్మ మహిళా డెయిరీ పథకం క్రింద పాడి పశువుల పెంపకాన్ని ప్రోత్సహించడంతో పాటు, పశువుల షెడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఇందిరమ్మ మహిళా డెయిరీ పథకానికి సంబంధించి పశువుల షెడ్ల నిర్మాణం, పాడి పశువుల కొనుగోలు, పశుగ్రాసం సాగు, మహిళలకు నైపుణ్య శిక్షణ తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో పాడి పశువుల కొనుగోలుకు ప్రస్తుత విడతలో మరో 250 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. వీరికి సంబంధించి ప్రత్యేక నాన్ ఆపరేటివ్ బ్యాంకు ఖాతాలను తెరవాలని అధికారులకు సూచించారు. 250 మంది లబ్ధిదారులకు విబి-జి రామ్ జి పథకం క్రింద పశువుల షెడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ సమావేశంలో డిఆర్డీవో శ్రీరామ్, జిల్లా పశు సంవర్ధక అధికారి పురందర్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఫిరంగి, సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం రూరల్ మండలంలోని పొలిశెట్టిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఈ రోజు రైతుల కు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది




**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 16** ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జె.ఉమా నగేష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ యాసంగి సీజన్ లో వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. వరి సాగు విస్తీర్ణాన్ని పూర్తిగా తగ్గించి, నీటి లభ్యత మరియు నేల స్వభావానికి అనుగుణంగా పెసర, మినుము, నువ్వులు, కుసుమ వంటి తక్కువ నీటి వినియోగం ఉన్న పంటలు, తక్కువ కాల పరిమితి ఉన్న ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించ వచ్చని తెలిపారు. అలానే రైతులు కేంద్ర ప్రభుత్వం యొక్క పథకాలు అందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ తప్పకుండా మీ దగ్గర లోని మీసేవ లో కాని,వ్యవసాయ విస్తరణ అధికారి ని కానీ సంప్రదించి చేయించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లిజె. ఉమా నాగేష్ లి, వ్యవసాయ విస్తరణ అధికారి యం .శ్రీ కావ్య మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

# మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

**లిమహిళలకు బహుమతులు అందజేసి అభినందించిన మున్సిపల్ చైర్మన్ జాము రవిలి**



**శామీర్ పేట అక్టోబర్ 16 (అక్షర రేఖ)** మూడుచింతలపల్లి పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో గురువారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ జాము రవి అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు, ఆర్పీలు, ఓబీలు, మెప్మా సిబ్బంది, సాంస్కృతిక కళాకారులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మ పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలను మున్సిపల్ చైర్మన్ జాము రవి అభినందించి, వారికి బహుమతులు అందజేశారు. మహిళలు ఐకమత్యంతో ముందుకు సాగుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు దోసకాయల లతా వెంకటేష్, పెద్దిరెడ్డి శ్రీలత, కొల్లాస్ రాజు, ఆది అజయ్ కుమార్, ముద్దం పాపిరెడ్డి, మెరుపాటి గోవర్ధన్ రెడ్డి, పులి ప్రభాకర్, గూడ జంగారెడ్డి, నాయకులు ఇర్రి రవీందర్ రెడ్డి, బూరుగు యాదగిరి, భూమేష్ గౌడ్, వైద్యనాథ్, మెప్మా టీఎంసీ నర్సింహ, మహిళా సంఘాల ప్రతినిధులు, ఆర్పీలు, ఓబీలు, సాంస్కృతిక కళాకారులు, మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ మోహన్ సింగ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, గౌతమి, సిబ్బంది పురపాలక సంఘ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపు కార్యాలయంలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

**--ఆడపడుచులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**--తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ పండుగ ప్రతీక: ఎమ్మెల్యే**





**మణుగూరు, అక్టోబర్ 16 ( అక్షర రేఖ ప్రతినిధి):** మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు శుక్రవారం అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు నిదర్శనమైన ఈ వేడుకల్లో పినపాక శాసనసభ్యులు, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన స్వయంగా మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ, పండుగ సంబరాల్లో పాల్గొని వారిలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ అసలైన ప్రతీక అని కొనియాడారు. కేవలం పూల పండుగగానే కాకుండా ఆడపడుచుల ఆత్మగౌరవానికి, కుటుంబ బంధాలకు, ప్రకృతితో ముడిపడిన మానవ జీవన విధానానికి ఇది అద్దం పడుతుందని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం, వారి సంతోషమే సమాజ పురోగతికి నిజమైన పునాది అని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. తరతరాలుగా వస్తున్న సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు సగర్వంగా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. అంతకుముందు వివిధ రకాల పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మల చుట్టూ మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు. పూల పరిమళాలు, మంగళ హారతులు, ఆటపాటలతో క్యాంపు కార్యాలయ ప్రాంగణం పండుగ శోభతో పులకించింది. నియోజకవర్గ ప్రజలందరి ఇళ్లలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎర్ర జెండా ఎగరవేసిన ఎర్ర రవి అమరుడు!

**12 ఏళ్లైనా చెరగని జ్ఞాపకం - చింతపల్లిలో కామ్రేడ్ కు ఘన నివాళి**



**చింతపల్లి అక్టోబర్ 16 (అక్షర రేఖ న్యూస్):** చింతపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజు అలుపెరుగని పోరాట యోధుడు, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఎర్ర రవి 12వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఏఐఎస్ఎఫ్ చింతపల్లి మండల సమితి ఆధ్వర్యంలో ఆయన స్మారక స్థూపానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో నాయకులు ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ శివ మాట్లాడుతూ... కామ్రేడ్ ఎర్ర రవి తన జీవితాన్ని విద్యార్థి, యువజన, ప్రజా ఉద్యమాలకే అంకితం చేశారని అన్నారు. విద్యార్థుల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం నిర్వహించిన నిజమైన కామ్రేడ్ అని కొనియాడారు. చింతపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో, విద్యార్థులను ఐక్యం చేసి, అలుపెరుగని పోరాటం చేసి కళాశాలను సాధించడంలో కామ్రేడ్ ఎర్ర రవి కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆ కళాశాలలో నేడు వందలాది మంది పేద విద్యార్థులు చదువుకోవడం ఆయన సాధించిన విజయానికి నిదర్శనమని అన్నారు. అంతేకాకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ముందుండి పోరాడారని, తెలంగాణ కోసం కేసులు, నిర్బంధాలను సైతం లెక్కచేయలేదని తెలిపారు. సమ సమాజ స్థాపన కోసం, అందరికీ ఉచిత, నిర్బంధ, శాస్త్రీయ విద్యా విధానం అమలు కావాలని, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్ లో మెరుగైన వసతులు కల్పించాలని, రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని వివరించారు. కామ్రేడ్ ఎర్ర రవి అకాల మరణం విద్యార్థి లోకానికి, వామపక్ష ఉద్యమానికి తీరని లోటని, ఆయన చూపిన మార్గంలో, ఆయన ఆశయ సాధన కోసం నేటి విద్యార్థి యువత కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంశోద్దీన్, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ముజఫర్, రిజ్వాన్, శివ, అరవింద్, ఎఐటియుసి నాయకులు హరిక్రిష్ణ, వెంకటయ్య, యాదయ్య, వి వెంకటయ్య, లింగం, విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

ఖమ్మం జిల్లా మహిళా ఉద్యోగుల భాగస్వామ్యంతో

ఘనంగా బతుకమ్మ సంబరాలు

– ఖమ్మం జిల్లా జీూజ నాయకులు హాజరు





**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 16** తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, మహిళా విభాగం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను ఉత్సాహభరితమైన వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మానవ జీవనానికి ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ, తెలంగాణ సంస్కృతీ వైభవాన్ని చాటిచెప్పారు. ఈ బతుకమ్మ సంబరాలకు కొనిదెన శ్రీనివాసరావు కార్యదర్శి టిఎన్జీవో, ప్రమీల డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, నీరజ ప్రిన్సిపాల్, ప్రమీల అధ్యక్షులు జిజేఎల్ఏ, అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, గంగవరపు నరేందర్ అసోసియేట్ అధ్యక్షులు, సూరంపల్లి రాంబాబు కోశాధికారి, ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సైదులు రంజాన్ ఎస్ టి యు రాష్ట్ర అధ్యక్షులు, కొండపల్లి శేష ప్రసాద్ అధ్యక్షులు హౌస్ బిల్లింగ్ సొసైటీ, డాక్టర్ పి. విజయ్ కుమార్ కార్యదర్శి, తాలూరి శ్రీకాంత్ టీఎన్జీవో నాయకులు, కే రుక్మారావు అధ్యక్షులు హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్, కోడి లింగయ్య కాంపాటి వెంకటరమణ కార్యదర్శి, పొట్ట పెంజర్ రామయ్య , షేక్ రంజాన్ అధ్యక్షులు యుటిఎఫ్ , గ్రామపంచాయతీ అసోసియేషన్ గురుమూర్తి, నాగులు మీరా, ఎస్ సుధాకర్ అధ్యక్షులు మున్సిపల్ అసోసియేషన్, బుర్రి వెంకటేశ్వర్లు మున్సిపల్ అసోసియేషన్, టీజీవో నాయకులు కనపర్తి వెంకటేశ్వర్లు, కరుణశ్రీ, జి.రమేష్, మోదు వెంకటేశ్వర్లు, డాక్టర్ బురుగు శ్రీనివాసు, కరుణశ్రీ,అరుణ జ్యోతి, రాంబాబు డిపిఓ, ఎస్కె గౌస్, టీజీవోఖమ్మం జిల్లా వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జీూజ), ఖమ్మం జిల్లా నాయకులు, వివిధ శాఖల ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, సంఘ ప్రతినిధులు

# కొత్త డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అఖిలపక్షం ఏర్పాటు చేయండి



కొత్త డీలిమిటేషన్ ప్రతిపాదనలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. కొత్త బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టే ముందు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని పార్టీల అభిప్రాయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష వైఖరిపై ఖర్గే తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గతంలో చేసిన విధంగా రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో బలవంతంగా ఆమోదింపజేసుకునే ప్రయత్నం మరోసారి చేయొద్దని ప్రధానిని కోరారు. ఆగస్టు 13న వర్షాకాల సమావేశాలను నిరవధికంగా వాయిదా వేసి ఇప్పటికే 64 రోజులు గడిచినా, పార్లమెంట్ ఉభయ సభలను ఇంకా వాయిదా వేయలేదని లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం కోసం ప్రభుత్వం పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయనుందని వార్తలు వెలువడిన నేపథ్యంలో ఖర్గే లేఖ రాసినట్లు తెలుస్తోంది. "డీలిమిటేషన్‌పై ఏ రాజ్యాంగ సవరణ బిల్లునైనా తీసుకురావడానికి ముందు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నేను మీకు ఏప్రిల్ 11న మొదటిసారిగా లేఖ రాశాను. కానీ, మీరు అలా చేయలేదు. ఆ తర్వాత ఏప్రిల్ 14న అర్ధరాత్రి దాటిన తర్వాత మీరు బిల్లులను బయటపెట్టి ఏప్రిల్ 16న ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 17న లోక్‌సభలో డీలిమిటేషన్‌పై రాజ్యాంగ సవరణ బిల్లుకు అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీని సాధించడంలో ప్రభుత్వం విఫలమైంది. ఆ తర్వాత జూలై 16, ఆగస్టు 27న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ మళ్లీ లేఖ రాశాను. ఇప్పుడు నేను నాల్గోసారి ఇలా రాస్తున్నాను. పార్లమెంటులో డీలిమిటేషన్‌పై కొత్త ప్రతిపాదనలను ఖరారు చేయడానికి ముందు వాటిపై సవివరంగా చర్చించడానికి దయచేసి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయండి. అన్ని రాజకీయ పార్టీలకు తమలో తాము, ఒకరితో మరొకరు, ఇతర భాగస్వాములందరితో చర్చించుకోవడానికి తగినంత సమయం ఉండాలి. గతంలో మీరు చేసినట్లుగా రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో బలవంతంగా ఆమోదింపజేయడానికి మళ్లీ ప్రయత్నించవద్దు."

**నెలాఖరులో బిల్లులు పెట్టే అవకాశం**

ఇదిలా ఉండగా, ఈ నెలాఖరులో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లుల ఆమోదం కోసం ఈ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై అనేక వార్తలు వెలువడుతున్నా, అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అటు నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లులను వర్షాకాల సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావించింది. అయితే, నీట్ పరీక్షా పత్రాల లీకేజీ వివాదం, సీజేపీ ఆందోళనల వల్ల కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి రావడంతో ఈ ప్రతిపాదనను తాత్కాలికంగా వాయిదా వేసింది. ఇప్పుడు ప్రత్యేక సమావేశాల్లో బిల్లులను ఆమోదించుకోవాలని భావిస్తోంది. అయితే, సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగుతోన్న వేళ ఈ బిల్లులు చర్చకు వస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. వాస్తవానికి ఒక రాజ్యాంగ సవరణకు పార్లమెంటులో ప్రత్యేక మెజారిటీ అవసరం ఉంటుంది. లోక్‌సభలో ఎన్డీఏ కూటమికి మెజారిటీ ఉన్నప్పటికీ, రాజ్యాంగ సవరణకు అవసరమైన మూడింట రెండు వంతుల సంఖ్యాబలం (సుమారు 360 సీట్లు) వారికి లేదు. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన 20మంది ఎంపీలు, శివసేన (యూబీటీ)కి చెందిన ఆరుగురు ఎంపీలు అధికార పక్షంలో చేరడంతో ప్రభుత్వ బలం కాస్త పెరిగింది. ఈ బిల్లులకు మరింత మద్దతు కూడగట్టేందుకు కేంద్ర ప్రభుత్వం డీఎంకే (ఐవీఖ) సహా పలు చిన్న పార్టీలతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

# అయోమయంలో భారత విదేశాంగ అధికారులు




అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత పర్యటనపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. రూబియో ముంబయిలో భారత ప్రభుత్వ అధికారులతో సమావేశం కానున్న విషయంపై విదేశాంగ శాఖ అధికారులకే స్పష్టత లేదని విమర్శించారు. ఆ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ వివరణ ఇవ్వాలని అన్నారు. ఒకవేళ మోదీ కోరుకుంటే తానే వివరిస్తానంటూ ఎక్స్‌లో వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అమెరికా రాయబారి సెర్గియో గోర్ ఇటీవల రూబియో పర్యటనకు సంబంధించిన వివరాలను వెల్లడించిన నేపథ్యంలో రాహుల్ పలు వ్యాఖ్యలు చేశారు. వచ్చే వారం ముంబయిలో భారత ప్రభుత్వ అధికారులతో రూబియో సమావేశమవుతారని, ఆ భేటీలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా పాల్గొంటారని భావిస్తున్నట్లు గోర్ తెలిపారు. దీనిపై స్పందించిన రాహుల్, భారత విదేశాంగ శాఖలోనే ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉందంటూ కేంద్రంపై తాజాగా విమర్శలు గుప్పించారు.

**'అధికారులంతా అయోమయంలోనే!'**

మార్కో రూబియో తన ఉద్యోగిని ముంబయికి పిలిపించుకున్నారంటూ రాహుల్ తన పోస్టులో పేర్కొన్నారు. విదేశాంగ శాఖలోని అధికారులు ఏం జరుగుతుందో తెలియక అయోమయంలో ఉన్నారని ప్రధాని మోదీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆ విషయం గురించి మోదీ వివరించాల్సి ఉంటుందని, లేదంటే తానే వివరించాల్సి వస్తుందంటూ సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా ఎద్దేవా చేశారు రాహుల్ గాంధీ.

**'గోర్ ఎందుకు వెల్లడిస్తున్నారు?'**

అయితే రూబియో పర్యటనపై కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే కేంద్రప్రభుత్వాన్ని ప్రశ్నించింది. భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో రూబియో భేటీ గురించి అమెరికా రాయబారి వివరాలు వెల్లడించడంపై అభ్యంతరం తెలిపింది. ఇలాంటి విషయాలను భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ప్రకటించాల్సి ఉండగా, అమెరికా రాయబారి ఎందుకు వెల్లడిస్తున్నారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ప్రశ్నించారు. భారత విదేశాంగ మంత్రి దేశంలో నిర్వహించే సమావేశాల వివరాలను ఇతరులు ప్రకటించడం అసాధారణమని ఆయన వ్యాఖ్యానించారు. రూబియో ముంబయిలో భారత ప్రభుత్వ అధికారులను కలుస్తారని చెప్పడం ఒకటైతే, ఆ సమావేశానికి జైశంకర్ కూడా వస్తారని అమెరికా రాయబారి ప్రకటించడం మరో విషయమని పేర్కొన్నారు.

**అక్టోబర్ 17 నుంచి 22 వరకు పర్యటన**

బ్లూమ్‌బర్గ్ న్యూ ఎకానమీ ఫోరంలో జరిగిన చర్చ సందర్భంగా గోర్ ఆ వివరాలను వెల్లడించారు. రూబియో ముంబయిలో భారత ప్రభుత్వ అధికారులతో సమావేశమవుతారని, దిల్లీ నుంచి మరికొందరు అధికారులు కూడా అక్కడికి వస్తారని చెప్పారు. జైశంకర్ కూడా ఈ సమావేశంలో పాల్గొంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఆ ప్రకటనే ఇప్పుడు కాంగ్రెస్ విమర్శలకు కారణమైంది. అమెరికా విదేశాంగ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, రూబియో అక్టోబర్ 17–22 వరకు ఉజ్బెకిస్థాన్, భారత్‌లో పర్యటించనున్నారు.

తొలుత ఉజ్బెకిస్థాన్‌లోని సమర్‌కండ్‌కు వెళ్లి, అక్కడ సెంట్రల్ ఆసియా దేశాలతో జరిగే సీ5ం1 మంత్రుల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం భారత్‌కు వచ్చి ముంబయి, గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో పర్యటిస్తారు. భారత్‌లో పర్యటన సందర్భంగా సీనియర్ ప్రభుత్వ అధికారులతో సమావేశమై ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై చర్చించనున్నారు. ఇంధన రంగంలో పరస్పర సహకారాన్ని పెంచుకునే అవకాశాలపైనా చర్చలు జరపనున్నారు. వ్యాపార రంగానికి చెందిన ప్రముఖులతోనూ రూబియో సమావేశమై వాణిజ్యం, పెట్టుబడులకు సంబంధించిన అంశాలపై మాట్లాడనున్నారు.

**వాణిజ్యం, ఇంధన రంగాలపై దృష్టి**

రూబియో పర్యటన రాజకీయ చర్చలకే పరిమితం కాకుండా వ్యాపార సంబంధాలపైనా ప్రధానంగా దృష్టి పెట్టనుంది. భారత్– అమెరికా మధ్య వాణిజ్యం, ఇంధన సహకారం, సాంకేతిక రంగంలో భాగస్వామ్యం, పెట్టుబడుల అవకాశాలు ఆ పర్యటనలో కీలకంగా ఉండనున్నాయి. అమెరికా కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెట్టడం, ఇరు దేశాల మధ్య వ్యాపార సంబంధాలను మరింత విస్తరించడం వంటి అంశాలపై చర్చలు జరిగే అవకాశం ఉంది. ఈ ఏడాది మే 23 నుంచి 26 వరకు రూబియో భారత్‌లో పర్యటించారు. ఇప్పుడు ఆయన చేపట్టనున్న పర్యటన ఈ ఏడాదిలో రెండో అధికారిక పర్యటన కానుంది.

# రోజుకు రూ. 200 కోట్ల నష్టం..
# కన్నాట్ ప్లేస్ బంద్‌పై వ్యాపారుల ఆవేదన



'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ప్రతిపాదించిన 'లెహ్రా దో తిరంగా' నిరసన కార్యక్రమం కారణంగా ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో సెంట్రల్ పార్క్‌ను మూసివేయడాన్ని వ్యతిరేకిస్తూ వ్యాపారులు దాఖలు చేసిన పిటిషన్‌పై తక్షణ విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అయితే, ఈ మూసివేత వల్ల చిన్న వ్యాపారులపై పడే ప్రభావం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పరిణామంతో తమకు రోజుకు సుమారు రూ. 200 కోట్ల నష్టం వాటిల్లుతోందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఢిల్లీ కిరాణా కమిటీ, ఢిల్లీ ఐరన్ అండ్ హార్డ్‌వేర్ మర్చంట్ అసోసియేషన్ ఈ మేరకు పిటిషన్ దాఖలు చేశాయి. పిటిషనర్ల తరఫున న్యాయవాది జై అనంత్ దేహాద్రాయ్.. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ముందు నేడు వాదనలు వినిపించారు. న్యూఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్ (ఎన్‌డీఎంసీ) అర్ధరాత్రి వేళ పార్క్‌ను మూసివేయాలని ఆదేశాలు జారీ చేసిందని, పండగ సీజన్‌లో ఈ నిర్ణయం వల్ల వ్యాపార కార్యకలాపాలు స్తంభించిపోయి, తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సీజేఐ సూర్యకాంత్.. "ఈ విషయంలో సంబంధిత వర్గాలన్నింటిలోనూ మంచి ఆలోచన వస్తుందని మేము ఆశిస్తున్నాము. పండగ రోజుల్లో చిన్న దుకాణదారులు తమ జీవనోపాధిని ఎలా సంపాదించుకుంటారో మాకు తెలుసు. వారి కుటుంబాలు ఎదుర్కొనే కష్టాలు, ఇబ్బందులు మాకు అర్థమవుతాయి" అని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో జస్టిస్ బాగ్చీ జోక్యం చేసుకుంటూ.. నిరసన తెలిపే హక్కు, శాంతిభద్రతల పరిరక్షణ, వ్యాపారం చేసుకునే హక్కు పరస్పరం ముడిపడి ఉంటాయని అన్నారు. ఒకవేళ ప్రభుత్వం విధించిన ఆంక్షలు అహేతుకమైనవని, వాటి వల్ల వ్యాపారులకు చట్టవిరుద్ధంగా నష్టం వాటిల్లిందని తర్వాత తేలితే, రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక అధికారాలను ఉపయోగించి కోర్టు నష్టపరిహారం ఇప్పించవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంపై ఇప్పటికే ఢిల్లీ హైకోర్టులో సంబంధిత పిటిషన్లు విచారణలో ఉన్నాయి. దసరా సెలవుల అనంతరం, అక్టోబర్ 26 లేదా 27 తేదీల్లో ఈ పిటిషన్‌పై విచారణ జరిపే అవకాశం ఉంది.

## ఐదేళ్లు పోరాడి కాపాడుకున్న పార్కు..

మళ్లీ నిర్లక్ష్యపు నీడలో!

డ్రైనేజీ లైన్‌తో దెబ్బతిన్న పార్కు.. పట్టించుకోని అధికారులు



ఎల్బీనగర్ అక్టోబర్ 16 తట్టి అన్నారం శ్రీ లక్ష్మీ గణపతి కాలనీలోని పార్కు స్థలాన్ని కాపాడుకునేందుకు ఐదేళ్లపాటు పోరాటం చేసిన కాలనీవాసులకు అధికారుల నిర్లక్ష్యం నిరాశ కలిగిస్తోంది. గతంలో పార్కు స్థలం కబ్జాకు గురికావడంతో కాలనీవాసులు హైడ్రా సహకారంతో తిరిగి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పార్కును అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తులు చేసినా స్పందన లేకపోవడంతో, కాలనీవాసులే ఇంటికింత చందాలు వేసుకుని పార్కును అభివృద్ధి చేసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం కూడా నిర్వహించారు. పార్కు మధ్యలో డ్రైనేజీ లైన్ కొంతకాలం తర్వాత పార్కు స్థలం కబ్జాకు సహకరించినట్లు తాము ఆరోపిస్తున్న కొందరు వ్యక్తుల కారణంగా అధికారులు తప్పుదోవ పట్టి, పార్కు మధ్యలో నుంచి డ్రైనేజీ లైన్ ఏర్పాటు చేశారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. దీంతో తాము కష్టపడి అభివృద్ధి చేసుకున్న పార్కు దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయగా, పార్కును తిరిగి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఫిర్యాదులు చేసినా స్పందన కరువు పార్కు సమస్యపై నాగోల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు, సంబంధిత ఎంఎంసీ నాగోల్ డిప్యూటీ కమిషనర్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు కాలనీవాసి నవీన్ రెడ్డి వరకాంతం తెలిపారు. అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఐదేళ్లపాటు పోరాడి కాపాడుకున్న పార్కును మళ్లీ అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాలనీవాసులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించడంతో పాటు పార్కు పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.--- నవీన్ రెడ్డి వరకాంతం శ్రీ లక్ష్మీ గణపతి కాలనీ, తట్టి అన్నారం

## సోమవారం లో పంజాబీ ధాబాను ప్రారంభించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 16** వైరా మున్సిపాలిటీల పరిధిలోని సోమవారంలో నూతనంగా ఏర్పాటు చేసిన పంజాబీ దాబాను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి రమేష్, బెజవాడ నాగేశ్వరరావు పువ్వాళ్ల రాము, తోటకూర శ్రీకాంత్, గొల్లపూడి వెంకటయ్య ఉయ్యూరు రామకృష్ణ దాబా నిర్వాహకులు మరియు సోమవారం గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఇది ప్రభుత్వాన్ని మార్చే కుట్ర

కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను, ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు నేహా బోరాను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఎలక్టోరల్ రోల్స్‌లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో తలపెట్టిన 'లెహ్రా దో తిరంగా' నిరసన ర్యాలీకి కొద్దిసేపటి ముందు ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ సాయంత్రం 5 గంటలకు సెంట్రల్ పార్క్‌లో నిరసన చేపట్టాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. అయితే, ఈ ర్యాలీకి మున్సిపల్ కౌన్సిల్ నుంచి అనుమతి లేదని, ఆ ప్రాంతంలో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత సెక్షన్ 163 అమల్లో ఉందని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలోనే ర్యాలీకి ముందు అభిజీత్ దీప్కేను, నేహా బోరాను కస్టడీలోకి తీసుకున్నారు. ఈ అరెస్టులు రాజకీయంగా తీవ్ర దుమారం రేపాయి. ప్రతిపక్షాలు విదేశీ శక్తులతో కలిసి 'ప్రభుత్వాన్ని మార్చే కుట్ర' (రెజీమ్ ఛేంజ్) పన్నుతున్నాయని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తీవ్ర ఆరోపణలు చేశారు. 'రెజీమ్ ఛేంజ్' వంటి పదాల వాడకంతో ప్రతిపక్షాల అసలు ఎజెండా దేశం ముందు బయటపడిందని.. విదేశీ శక్తులతో కలిసి దేశాన్ని అస్థిరపరిచేందుకు అర్బన్ నక్సల్స్ పన్నిన పన్నాగం ఇది అని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో అధికారం ప్రజల తీర్పుతో వస్తుంది కానీ, అరాచకంతో కాదు అని ఆయన హితవు పలికారు. నేతల అరెస్టులు జరిగినప్పటికీ, సుమారు 200 నుంచి 300 మంది నిరసనకారులు కన్నాట్ ప్లేస్‌కు చేరుకుని తమ నిరసనను కొనసాగించారు.

## బంగ్లాదేశ్ తరహాలో పాలన మార్పునకు కాంగ్రెస్ కుట్ర..

బంగ్లాదేశ్‌లో జరిగిన తరహాలో భారత్‌లోనూ పాలన మార్పునకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నామనే పేరుతో దేశంలో అరాచకాన్ని సృష్టించేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని, రాజ్యాంగ సంస్థలను దెబ్బతీయడమే వారి లక్ష్యమని విమర్శించారు. శుక్రవారం ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్, రాహుల్ గాంధీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో ఇటీవలి పరిణామాలు అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని రాజ్‌నాథ్ అన్నారు. యువత శక్తిని దేశ అభివృద్ధికి వినియోగించకుండా, రాజకీయ అస్థిరత సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బంగ్లాదేశ్ తరహాలో పాలన మార్పు తీసుకురావాలని కాంగ్రెస్ నేతలు బహిరంగంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. వారి వ్యాఖ్యలను బట్టి ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరచడమే ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోందన్నారు.

**అధికారం కోసమే అరాచకమా?**

ఎన్నికల సంఘం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్నామని కాంగ్రెస్ చెబుతున్నా.. అసలు లక్ష్యం అధికారం చేజిక్కించుకోవడమేనని రాజ్‌నాథ్ ఆరోపించారు. 'పాలన మార్పు' వంటి పదాలను ఉపయోగించడం వెనుక ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రాజకీయ స్వార్థం కోసం దేశ ప్రయోజనాలను పక్కనపెడితే ప్రజాస్వామ్య చర్చలు వాస్తవాల ఆధారంగా కాకుండా

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com